

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM    TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 100 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం 22 జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




1959 - 2024
దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్



# గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర



- విశాఖ తీరంలో లక్షలాదిగా యోగాసనాలు
- ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోడీ

**విశాఖపట్టణం,జూన్21(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొనడంతో ఈ కార్యక్రమం ప్రతిష్ట మరింత పెరిగింది. పదేళ్లుగా ప్రపంచ ప్రజలందరూ జరుపుకుంటున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 11వ ఏడాది కార్యక్రమం ఈసారి ఏపీకి ప్రతిష్ఠాత్మకమైంది. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా విశాఖ వేదికగా యోగాడే జరిగింది. ఈ విశేష కార్యక్రమాన్ని ఏ.పి.ప్రభుత్వం రికార్డు స్థాయిలో నిర్వహించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా యోగ సాధకులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది యోగా సాధకులు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం.



## జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్21(సమయజ్యోతి):**

ఆర్థికంగా దేశం బలపడకపోవడానికి దేశ జాభా కారణమని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు. తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలో తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. దేశ జనాభా ఇందుకు కారణమన్నారు. జనాభా నియంత్రణను భాషా లేదా మతపరమైన సమస్యగా కాకుండా ఆర్థిక సమస్యగా చూడాలన్నారు. చాలా అభివృద్ధి జరుగుతున్నా.. ఫలితాలు మాత్రం అందరికీ అందడం లేదన్నారు. ఇందుకు జనాభా పెరుగుదలే కారణమన్నారు. గత రెండు పర్యాయాల్లో మోదీ ప్రభుత్వం సాధించిన అనేక విజయాలను ఈ సందర్భంగా గడ్కరీ ప్రస్తావించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మిగిలే ఉందని వ్యాఖ్యానించారు. ఏదేమైనా తాను చేయాల్సిన పనులను పార్టీ నిర్ణయిస్తుందని, ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'ఇప్పటివరకు చూసిందంతా న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, బాధ్యతలు ఏంటనే విషయాన్ని పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నేను నిర్వర్తిస్తా. ఇటీవల రోడ్ల పనుల కంటే వ్యవసాయం ఇతర సామాజిక కార్యక్రమాలపై నేను ఎక్కువగా దృష్టి సారిస్తున్నా' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 11ఏళ్ల మోదీ పాలన గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన గడ్కరీ.. విదర్భలో రైతుల ఆత్మహత్యలను ఆపేందుకు కృషి చేయాలన్నదే తన కోరిక అన్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సమర్థనీయం కాదు

## భారత్ దౌత్యనీతిని ప్రదర్శించాలి : సోనియా



02

**న్యూఢిల్లీ,జూన్ 21(సమయజ్యోతి):**

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఖండించారు. మోడీ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ మౌనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతపై సోనియా గాంధీ స్పందించారు. భారత్ చారిత్రక నైతిక స్థైర్యాన్ని కోల్పోయిందని.. మానవ హక్కుల ఉల్లంఘనలపై మౌనం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మానవతా బాధ్యతను గుర్తు చేశారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వ్యాసం రాశారు. దాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. ఇరాన్ భారతదేశానికి మిత్ర దేశమని, ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ బాగానే ఉన్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరాన్- భారత్ మధ్య స్నేహానికి ఉదాహరణగా.. 1994 నాటి జమ్మూ కశ్మీర్ సమస్యను గుర్తు చేశారు. 1994లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌లో కశ్మీర్ అంశంపై భారతదేశాన్ని విమర్శించే తీర్మానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని నిరోధించడంలో ఇరాన్ సహాయపడిందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భారత్- ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్నాయని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితిలో.. శాంతి, సంభాషణల వారధిగా మారడానికి భారతదేశానికి దౌత్య శక్తి, నైతిక బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వియుక్త సూత్రం కాదని, పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న.. పౌరులందరి భద్రతకు సంబంధించిన విషయం అని స్పష్టం చేశారు.

## విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

### మరో ముగ్గురు ఇరాన్ టాప్ కమాండర్ల హతం



**టెహ్రాన్,జూన్21(సమయజ్యోతి):**

ఇరాన్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడులతో విరుచుకుపడుతోంది. ఈ దాడుల్లో ఇప్పటికే పలువురు కీలక నేతలు, అణు శాస్త్రవేత్తలను కోల్పోయిన ఇరాన్ తాజాగా మరో ముగ్గురు టాప్ కమాండర్లను కోల్పోయింది. దీంతో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కు గట్టి దెబ్బ తగిలింది. ఈ దాడుల్లో మృతి చెందిన కమాండర్లలో ఇరాన్ ఖుద్స్ ఫోర్స్ ఆయుధ సరఫరా విభాగం కమాండర్ బెహ్నామ్ షాహ్‌రియారీ కూడా ఉన్నట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. ఇజ్రాయెల్ సరిహద్దు నుంచి 1,000 కిలోమీటర్ల దూరంలోని పశ్చిమ ఇరాన్‌లో బెహ్నామ్ షాహ్‌రియారీ నడుపుతున్న వాహనంపై బాంబు దాడి జరపడంతో అతను హతమైనట్టు ఐడీఎఫ్ ధ్రువీకరించింది. ప్రాక్సీలకు ఇరాన్ ఆయుధాల స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను పర్యవేక్షించడంలో ఇతను కీలకవ్యక్తిగా ఉన్నట్టు తెలిపింది. లెబనాన్‌లో హెజ్‌బుల్లా, గాజాలో హమాస్, యెమెన్‌లో హౌతీ మిలీటియాకు నేరుగా ఆయుధాల సరఫరాలో ఇతని ప్రమేయం ఉంది. ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణల్లో ఇజ్రాయెల్ పౌరులు, సైనిక బలగాలపై ప్రయోగించిన రాకెట్లు, క్షిపణులను సరఫరా చేయడంలో సాహ్‌రియారీ పాత్ర కీలకమని ఐడీఎఫ్ తెలిపింది. కాగా, ఇజ్రాయెల్ శనివారం ఉదయం జరిపిన మరో దాడిలో ఖుద్స్ ఫోర్స్ పాలస్తీనా డివిజన్ హెచ్ సయీద్ ఇజాదీ మరణించాడు. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న మమాస్ మారణహోమానికి పాల్పడడానికి ముందు ఈ ఘటనకు ఎ÷-లానింగ్, వనరుల సరఫరా వంటివి ఇజాదీ చేసినట్టు ఐడీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. శనివారంనాడే ఇరాన్‌కు చెందిన మరో కమాండర్ అమిన్ పౌర్ జోడకీ కూడా హతమైనట్టు పేర్కొంది. ఐఆర్‌జీసీ సెకెండ్ డ్రోన్ యూనిట్‌కు ఇతను డిప్యూటీ కమాండర్‌గా ఉన్నట్టు తెలిపింది. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఈ దాడులు చేపడుతోంది.



02

# దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

### నాడు అన్ని కంపెనీలను సులువుగా అనుమతులు

### దేశంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉంది : కేటీఆర్

**హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి):**

స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం.

మొదటి పేజీ తరువాయి

# దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ-హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు. కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు. వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు. బటర్ ఫ్లై ఎఫెక్ట్ గురించి చెప్పుకున్నట్టే కేసీఆర్ ఎఫెక్ట్ గురించి కూడా చెప్పుకోవాలి. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుంది అనడానికి తెలంగాణ విజయగాథనే నిదర్శనం. కోటి ఇండ్లకు శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ ఒకటి. 80 మీటర్ల సముద్ర మట్టం నుంచి 618 మీటర్లకు నీటిని తీసుకెళ్లే ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఇన్ లాండ్ ఫిషరీస్‌లో తెలంగాణ నెంబర్ వన్. పారిశ్రామిక అవసరాల కోసం తగినంత నీటిని అందుబాటులో ఉంచిన రాష్ట్రం తెలంగాణ. కేసీఆర్ హయాంలో ఫ్లోరోసిస్ పూర్తిగా నిర్మూలించబడింది. హైదరాబాద్ లాంటి నగరానికి నీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారాన్ని కేసీఆర్ చూపించారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు ప్రతినిధిగా మీ భాగస్వామ్యం కోసం వచ్చాను. మనం కలిసి అద్భుతాలు చేయవచ్చు. తెలంగాణకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని నేను బలంగా నమ్ముతున్నాను. ఈ ప్రపంచానికి ఇండియానే భవిష్యత్తు. తెలంగాణ తన విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.బూర్గంపాడు ఘటన అనుమానుషం బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళలపై దాడి అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. బూర్గంపాడు ఘటన సీఎం ఆలోచనలకు అద్దం పడుతోందన్నారు. సీఎంగా అలాంటి వ్యక్తి ఉంటే రాజ్యాంగం ఎక్కడ అమలవుతుంది..? దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చే హామీ ఇదేనా..? దేశ మహిళలకు ప్రియాంకా గాంధీ ఇదే గౌరవం కోరుకుంటున్నారా..? మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతున్న సమానత్వం ఇదేనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

## 22వేల మంది రైతులకు రైతుభరోసా ఎగవేత

**వారికి వెంటనే రైతు భరోసా సాయం అందించాలి**

**లేకుంటే 22వేల మందితో ఓఆర్ఆర్ దిగ్బంధిస్తాం**

**జిన్నారం రైతు ధర్నాలో హరీష్ రావు హెచ్చరిక**



సంగారెడ్డి,జూన్21(సమయజ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధం చేస్తామని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదన్నారు. 22 వేల మంది రైతు కుటుంబాలతో ఓఆర్ఆర్ పై వంటావార్పు చేసి బంద్ చేస్తామని ప్రకటించారు. శనివారం సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేసిన రైతుల మహా ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ఏర్పాటు చేసి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేశారన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగకుండా భరోసా కలిపించారన్నారు.రైతులు వ్యవసాయ భూముల్లో పంటలు సాగు చేస్తున్నా ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు చెల్లించడం లేదన్నారు. కేసీఆర్ రైతులకు ఎకరానికి రూ.10 వేలు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఫించన్ నెలకు రూ.2 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చారని.. ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలలో రైతులకు వ్యవసాయం కోసం 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేసిందన్నారు. కరెంట్ కోతలు లేకుండ సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోతలు ప్రారంభమైన్నాయని ఆరోపించారు. అనుముల రేవంత్‌రెడ్డి కాదు కోతల రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పటాన్‌చెరు ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులు పంటలు సాగు చేసేందుకు అప్పులు చేసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతుల కుటుంబాలు అప్పుల పాలు కావడం జరిగిందన్నారు. రైతు భరోసాను ఎన్నిక భరోసాగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అందరికి ఇస్తామని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగిలో రైతులకు రైతు భరోసా డబ్బులు వేయలేదని, మండలంలో ఒక్క గ్రామంలో ఉన్న రైతులకు వేశారన్నారు . ఓట్లు కోసం రైతు బంధు పథకంలో డబ్బులు వేస్తామని ప్రకటన చేశారని ఆరోపించారు. ఒక రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రైత భరోసా డబ్బులు రూ. 12 వేలు బాకి ఉందని, ముందుగా రైతులకు బాకీ ఉన్న రూ.12 వేలు వేయాలని డిమాండ్ చేశారు. రైతులను చైతన్యం చేసి రైతు భరోసా కోసం పోరాటం చేస్తామన్నారు. దేవుండ్ల మీద ఒట్టు వేసి హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కటి అమలు చేయలేదన్నారు. రైతుల పంట రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ఇంత వరకు అమలు చేయలేదన్నారు. బ్యాంకులు రైతులకు పంట రుణాలు ఇవ్వకపోవడంతో వడ్డీ వ్యాపారుల నుంచి అప్పులు తీసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు పంటలు సాగు చేసేందుకు రూ.3 వడీకి అప్పులు తీసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు తీసుకోన్న పంట రుణాలు చెల్లించి, తిరిగి కొత్త రుణాలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి తెలుపడంతో ఎంతో మంది రైతులు బ్యాంకులో ఉన్న అప్పులు చెల్లించారన్నారు. అప్పులు చెల్లించిన రైతులకు బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు. రైతులకు భరోసా కలిపించేందుకు కేసీఆర్ రైతు బీమా పథకంను అమలు చేయగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. రైతులు చనిపోతే కేసీఆర్ ప్రభుత్వం రైతు కుటుంబానికి రూ.5 లక్షల భీమా డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. రైతులకు భాకీ ఉన్న రూ.12 వేలు ముందుగా రైతుల ఖాతాలో జమా చేస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పంటల బీమా పథకం అమలు చేస్తామని ప్రకటించి ఇంత వరకు అమలు చేయడం లేదన్నారు. అసెంబ్లీ సమావేశంలో పంటల బీమా పథకంను అమలు చేస్తామని ప్రకటించి, మాట తప్పడం జరిగిందన్నారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలను బంద్ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వికారాబాద్, గద్వాల్ జిల్లాలో రైతులు పంట భూములు తీసుకోరాదని పోరాటం చేస్తే బేడిలు వేసి జైల్లో పెట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంకు గుణపాఠం చెపేందుకు రైతులు సిద్దంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో రైతు రాజ్యం కాదు బేడీల రాజ్యం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూములు కొనుగోలు చేసేందుకు రియల్ వ్యాపారులు వచ్చే వారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అవసరం కోసం భూములు అమ్మకం చేస్తామని తెలిపినా ఎవరు ముందుకు రావడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి జహీరాబాద్‌కు రావడంతో ఎమ్మెల్యే మాణిక్‌రావు నియోజకవర్గ అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయాలని కోరిన ఒక పైసా ఇవ్వలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఎక్కడికి పోయినా ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 25 లక్షలు, మున్సిపాలిటీలకు రూ.30 లక్షలకుపైగా నిధులు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఒక ఎమ్మెల్యే ఆడిగిన నిధులు మంజూరు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి కుర్చీలో ఉండి రాష్ట్రం పరువు తీస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ గ్రామా పంచాయతీలకు ట్రాక్టరులు పంపిణి చేస్తే డీజీల్‌కు పైసాలు లేక పనులు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులను మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయిందన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్ ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతరెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆదర్శరెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం గౌడ్, బాల్‌రెడ్డి, మాణిక్యం, తొంట అంజయ్య, సోమిరెడ్డి, చంద్రాగౌడ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సమర్ధనీయం కాదు

మొదటి పేజీ తరువాయి

వారి భద్రతను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం విదేశీ దౌత్యంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై హమాస్ జరిపిన దాడిని సోనియా గాంధీ ఖండించారు. హమాస్ పై ఇజ్రాయెల్ జరిపిన ప్రతీకారం.. భయంకరమైనదిగా, అసమానమైనదిగా అభివర్ణించారు. ఈ దాడిలో ఎన్నో ఇళ్ళు, కుటుంబాలు, ఆసుపత్రులు నాశనమయ్యాయని.. 55,000 మందికి పైగా పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇంత భయంకరమైన దాడిని చూసి కూడా భారత్ మౌనంగా ఉండట కూడదన్నారు. ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధంలో భారత్ కల్పించుకోకపోవడాన్ని ఆమె విలువ లొంగుబాటుగా ఉన్నదని విమర్శించారు. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను అనుసరించాలని ఆమె సూచించారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక

**విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం**

**ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు వుసిన ప్రధాని**

**యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య**

విశాఖపట్టణం,జూన్21(సమయజ్యోతి):

విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ... ‘అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక పక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు‘ అని మోదీ అన్నారు. ‘ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు‘ అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. ‘యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం‘ అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రాక్షాళన

**అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి**

హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి):

భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమమార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా శనివారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.



## ఆందోళనకరంగా ఉద్యోగాల కల్పన

**కొత్తవారికి ఎదురుచూపు..ఉన్నవారి తొలగింపు-ఫీల్‌గుడ్ భావనలో ప్రధాని మోడీ**

ముంబై,జూన్21(సమయజ్యోతి):

దేశంలో ఐటి ఉద్యోగాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు దిగ్గజ సంస్థలు ఉద్యోగులను ఉన్నపళంగా తొలగించడం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కొత్తగా ఉద్యోగాల కల్పన కూడా అంతంతమాత్రంగానే ఉంటోంది. పట్టాలు పుచ్చుకుని బయటకు వస్తున్న వారిలో చాలామంది ఉద్యోగాలు దొరక్క ఆందోళన చెందుతున్నారు. దేశీయ ఐటీ దిగ్గజ సంస్థలు ఆరేడు త్రైమాసికాలుగా వెల్లడిస్తున్న ఆర్థిక ఫలితాల్లో నికర ఉద్యోగుల సంఖ్య తగ్గడమే కానీ, పెరిగింది లేదు. అయితే తాజా జులై-సెప్టెంబరు ఫలితాల్లో మాత్రం ఇందుకు భిన్నంగా ఉద్యోగుల సంఖ్య పెరగడం, తాజా ఉత్తీర్ణుల ఎంపికలనూ ప్రణాళిక మేరకు చేపడుతున్నామని ఆయా యాజమాన్యాలు ప్రకటించడం.. ఉద్యోగార్థులకు భవిష్యత్తుపై ఆశలు చిగురింప చేశాయనే చెప్పాలి. వివిధ సంస్థల్లో ఉద్యోగుల క్షీణత గణనీయంగా పెరుగతూ వచ్చింది. కృత్రిమమేధ ప్రాజెక్టుల్లోనూ ఆర్డర్లు వస్తున్నట్లు వెల్లడించడం, అధునాతన సాంకేతికతలపై మన నిపుణులకు ఉన్న సామర్థ్యాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థలు గుర్తించినట్లయ్యింది. కళాశాల ప్రాంగణాల్లో ఎంపిక చేసి, గతంలో ఆఫర్ లెటర్ ఇచ్చిన అందరినీ తప్పనిసరిగా చేర్చు కుంటున్నట్లు ఈ సంస్థలన్నీ ప్రకటించాయి. కానీ జీతాలు పెరిగే కొద్దీ కొత్తవారిని తీసుకుంటూ పాతవారిని తొలగిస్తున్నారు. దేశం ప్రతి రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని మోడీ అభివర్ణించారు. పేదలకు 3 కోట్ల కొత్త పక్కా గృహాలు ఇచ్చాం. రూ.9 లక్షల కోట్ల ఇన్ఫ్రా ప్రాజెక్టులపై పని మొదలైంది. 15 వందేభారత్ రైళ్లు ప్రారంభించాం. 8 కొత్త ఎయిర్ పోర్టుల పనికి శ్రీకారం చుట్టాం. యువతకు రూ.2లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీ ఇచ్చాం. రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లను బదిలీ చేశాం. 70 ఏళ్లు దాటిన వృద్ధులకు ఉచిత వైద్యానికి ఏర్పాట్లు చేశాం. 5 లక్షల ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేశాం. స్టాక్‌మార్కెట్ సూచీల్లో దాదాపు 7 శాతం వృద్ధి నమోదైంది. విదేశీ మారకద్రవ్యం 700 బిలియన్ డాలర్లను దాటేసింది. అంటూ ప్రధాని ఎక్కడికి వెళ్లినా చెబుతున్నారు. ప్రపంచ భవిష్యత్తును భారత్ నిర్ణయిస్తుంది. మా ప్రభుత్వ మూడో విడత పాలనతో రేటింగ్ ఏజెన్సీలు దేశ వృద్ధిరేటును గణనీయంగా పెంచాయి‘ అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న దేశమని ప్రధాని మోదీ అభివర్ణించారు. పేదల కష్టాలు తమకు బాగా తెలుసన్నారు.

## 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య : పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి):

అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశాల్లో విద్యనభ్యసించేందుకు ఇక నుంచి ఏడాదికి 500 మందికి అవకాశం కల్పించనున్నారు. అందుకు సంబంధించిన ఫైలుపై తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, గిరిజన అభివృద్ధి, దివ్యాంగుల, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ తొలి సంతకం చేశారు. సచివాలయంలో 2వ అంతస్తులోని తన చాంబర్‌లో మంత్రిగా శనివారం ఉదయం ఆయన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 844 మంది దివ్యాంగులకు రూ.5 కోట్లతో స్వయం ఉపాధి కల్పించే యూనిట్ల మంజూరు, అదేవిధంగా దివ్యాంగులకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి తద్వారా 2367 మందికి 3.50 కోట్లను పంపిణీ చేసే ఫైలుపై సంతకం చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కీమ్ ద్వారా ఇప్పటివరకు ఏటా 210 మంది ఎస్సీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నతవిద్యా అభ్యాసానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇప్పుడు విద్యార్థుల సంఖ్యను 500 లకు పెంచారు. అందుకు సంబంధించిన ఫైలుపై కూడా మంత్రి సంతకం చేశారు. అదేవిధంగా మేడారం జాతరలో ఏర్పాట్లకు సంబంధించిన రూ.45 కోట్ల పనులకు, రూ.79.61 కోట్లతో గిరిజన విద్యాలయాల మరమ్మతు పనులకు, మినీ గురుకులాల నిర్వహణకు 17.18 కోట్లను, అదేవిధంగా ఐఐటీ, నీట్‌లో ర్యాంకులను సాధించిన 100 మంది గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించేందుకు ఆమోదం తెలిపారు. అనుమతులు మంజూరు చేశారు.

## సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవరణలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత పట్టణంలోని అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సరస్వతి శిశు మందిర్ పాఠశాల మైదానం లో యోగా ప్రత్యేకత గురించి తెలియజేస్తూ యోగాసనాలు చేయించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో యోగ గురువు ఏ. లచ్చన్న గౌడ్ మాట్లాడుతూ మానసిక, శారీరక, ఆధ్యాత్మిక అభ్యాసం యోగ.ఇది మనస్సు, శరీరం ఆత్మను పొందడంలో సహాయపడుతుంది.యోగ’ అనేది’ఐక్యత’ను సూచిస్తుంది.యోగా పూర్వ కాలం నాటిది.యోగా ఆరోగ్యం మొత్తం వ్యక్తిత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.ఈ యోగాసనాలలో కొన్ని త్రికోణాసనం, వృక్షాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తావాసనం, సర్వాంగాసనం, హనుమానాసనం,గోముఖాసనం మొదలగు



ఆసనాలలో కొన్ని చేయించడం జరిగింది. ఈ యోగాసనాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని,సమతుల్యతను పెంచడంలో సహాయపడతాయి, అలాగే ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడతాయి. ఇంకా యోగాసనాలు రక్తపోటును తగ్గించడంలో జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి అని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మెర్వ రాజు, క్యామ భాస్కర్, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్ర సత్యనారాయణ, సిద్దూ,మ్యడం కృష్ణ, ఎం. విజయ్ యాదవ్, వేద విష్ణు, కొంగరి కృష్ణమూర్తి, రాకేష్ శెట్టి, జి. వాటర్ శ్రీను వాస్ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ నగర్ లో కంట్రోలర్ నియామకం



సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో ఆర్మూర్ డిపో నుండి కంట్రోలర్ ను నియమించారు. కిసాన్ నగర్ లోని రెండు బస్టాండ్లలో నిజామాబాద్ రెండు డిపోలకు చెందిన ఎక్స్ప్రెస్ బస్సులు ఆపకపోవడంతో సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు పలుమార్లు ప్రజాప్రతినిధులకు, ఆర్టీసీ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. నిజామాబాద్ ఆర్ఎం స్పందించి కిసాన్ నగర్ లో అన్ని ఎక్స్ప్రెస్ బస్సులు రెండు బస్టాండ్లలో ఆపేలా చర్యలు తీసుకున్నారు. దాంట్లో భాగంగా ఎన్విరెడ్డిని కంట్రోలర్ గా నియమించారు. శనివారం కంట్రోలర్ తో పాటు సీనియర్ సిటిజన్ అధ్యక్షులు మనోహర్, సభ్యులు, మాజీ ఎంపీపీ నాగభూషణం తదితరులు బస్టాండ్ లో ఉండి ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఇకనుండి కిసాన్ నగర్ లో ఎక్స్ప్రెస్ లు తప్పకుండా ఆగుతాయని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# శస్త్ర చికిత్స కోసం 2 లక్షల ఎల్ఓసి అందజేత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

గుండె జబ్బుతో బాధపడుతున్న వేల్పూర్ మండలం రామన్నపేట జాగర్ల ఉపేంద్ర కు శస్త్ర చికిత్స కోసం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2 లక్షల ఎల్ఓసిని అందజేశారు. ఉపేంద్ర కుటుంబీకులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సునీల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# మంత్రి అడ్లూరిని కలిసిన మానాల మోహన్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ సెక్రటేరియట్ లో మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను శనివారము రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# మంత్రి వడ్లూరిని కలిసిన మహమ్మద్ షబ్బీర్ అలీ

సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో

హైదరాబాదు సచివాలయంలో శనివారము నూతన మంత్రి అడ్లూరి లక్ష్మన్ ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయ పాఠశాలల్లో విద్యార్థులతో ఉపాధ్యాయులు యోగాసనాలు అభ్యాసన చేయించారు. యోగా ఆసనాల ప్రాముఖ్యతను వివరించినట్లు ఎంఈఓ బట్టు రాజేశ్వరి తెలిపారు.



# రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం



సమయజ్యోతి న్యూస్ జూన్ 21

బజార్ హత్నూర్ బోథ్

సోనాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని రైతుల కోసం అహర్నిశలు ఆలోచిస్తూ జొన్నల కొనుగోలు గత ప్రభుత్వం 8 క్వింటాళ్ల కొన్న సందర్భంలో నేటి ప్రజా ప్రభుత్వం 14 క్వింటల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా సకాలంలో పంట డబ్బులు అందించి, అదేవిధంగా ప్రతి రైతుకి రైతు భరోసా ద్వారా ఎకరాకు 6000 చొప్పున పంట సాయాన్ని అందిస్తూ 66 లక్షల రైతుల అకౌంట్లో ఏడు వేల పదికోట్ల డబ్బులు జమచేసి రైతు ల చిరునవ్వే ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి రేవంత్ రెడ్డి కి అదేవిధంగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, సీతక్కకి , నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సోనాల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్ , సీనియర్ నాయకులు , రామయ్ రాము, విజయ్ భాస్కర్ రెడ్డి , గోరే బాయ్, ముండే శ్రీధర్, అమృత్ రావు , రైతులు రామారెడ్డి , ఆశన్న , తదితరులు పాల్గొన్నారు

# నూతన కలెక్టర్ ను సన్మానించిన -కేశ వేణు

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ లో నూతన కలెక్టర్ టీ వినయ్ కృష్ణ రెడ్డిని శనివారము నూడా చైర్మన్ కేశ వేణు, నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పార్ధ సారథి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.



# కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

పటాన్చెరు పరిధిలోని పరేక్ ప్లాస్ట్ పరిశ్రమ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం చేసినట్లు పరేక్ ప్లాస్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు శుక్రవారం సంగారెడ్డి లోని కార్మిక శాఖ కార్యాలయంలో డీసీఎల్ రవీందర్ రెడ్డి సమక్షంలో పరిశ్రమ యాజమాన్యం తరపున సమీర్ కులకర్ణి కార్మిక సంఘం తరపున యూనియన్ అధ్యక్షులు మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ల మధ్య వేతన ఒప్పందంపై చర్చలు జరిగాయని తెలిపారు మెరుగైన వేతన ఒప్పందం అందిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు తమ సంఘంపై కార్మికుల పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెరుగైన వేతన ఒప్పందం చేయడమైనదని ఆయన తెలిపారు రాబోయే రోజుల్లోనూ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు మెరుగైన వేతన ఒప్పందం చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరిశ్రమ కార్మికులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం ప్రతినిధులు సతీష్ బాలరాజు మంగరావు వినోద్ సత్యనారాయణ శ్రీకాంత్ బాల్ రెడ్డి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# కర్ణాటక మంత్రి బోసురాజ్ 79వ జన్మదినోత్సవం

## జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణపేట జిల్లా**

కర్ణాటక రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఎన్ఎస్ బోసురాజ్ 79వ జన్మదిన వేడుక రాయచూరు జిల్లా లో శనివారం ఘనంగా నిర్వహించారు.అయన జన్మదినోత్సవం పురస్కరించుకొని చైతన్య సాగర్ పుస్తకావిష్కరణ చేశారు. ఈ జన్మ దినోత్సవం సందర్భంగా కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా బొకేతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్ నాయకులు పల్లె సురేష్ సంతోష్ పాటిల్, శంకర్ రెడ్డి గౌడ తదితరులు పాల్గొన్నారు.



# పటాన్చెరు చరిత్రలోనే అతిపెద్ద యోగా డే వేడుకలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి పటాన్చెరు చరిత్రలోనే మొట్ట మొదటిసారి వేలాదిమందితో కలిసి సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారుఉదయం 6:30 నుండి 09:00 గంటల వరకు పతాంజలి యోగ సమితి శిక్షకుల సౌజన్యంతో రెండున్నర గంటల పాటు వివిధ రకాల యోగా భంగిమలు ప్రదర్శిస్తూ ప్రతి ఒక్కరిని భాగస్వాములు అయ్యేలా కార్యక్రమాన్ని నిర్వహించారు యోగ ప్రాముఖ్యతను తమ ఆసనాల ద్వారా వివరిస్తూ సంపూర్ణమైన ఆరోగ్య జీవనశైలికి యోగ ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు ఈ సందర్భంగా పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనిషి తన ఆరోగ్యం పై దృష్టి పెట్టకపోవడం మూలంగా మానసిక శారీరక సమస్యలతో నిరంతరం బాధపడుతూ అనారోగ్యకరమైన జీవితాలను కొనసాగిస్తున్నారని తెలిపారు ఈ నేపథ్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రజలకు యోగ ప్రాముఖ్యతను తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో మైత్రి మైదానంలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించామని తెలిపారు మనిషి నిత్యం ఎదుర్కొనే మానసిక ఆరోగ్య సమస్యలకు సర్వరోగ నివారిని యోగ అని అన్నారు యోగాకు కులం మతం ప్రాంతం జాతి లేదని ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగమని తెలిపారు యావత్తు ప్రపంచానికి భారతదేశం అందించిన మహోన్నత సాధనం యోగ అని అన్నారు ఈ సందర్భంగా పటాన్చెరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలను ఎమ్మెల్యే జిఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు విద్యార్థి దశనుండే మత్తు పదార్థాల వినియోగం వాటి దుష్ఫలితాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ కల్చర్ ఎక్కువగా కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు ప్రతి పౌరుడు తన బాధ్యతగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు ఎక్కడైనా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారుతెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ తొలిమలి దశ తెలంగాణ పోరాటంలో కీలకపాత్ర పోషించడంతోపాటు ప్రత్యేక తెలంగాణ సాధనకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్ భారత్ స్వాభిమాన్ అధ్యక్షులు శ్రీధర్ రావు పతంజలి యోగాసమితి రాష్ట్ర అధ్యక్షులు పస్పురి శివుడు యోగ గురువు శివకుమార్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు




# రైతు భరోసా పథకంలో నిధులు జమ - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంత రైతులకు గత 4 రోజుల నుండి వారి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వానాకాలం - 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని,ఈ వివరాలకు అనుగుణంగా పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకం లో భాగంగా1,68238 రైతులకి గాను 342.3 కోట్లు కేటాయించడం జరిగినదని ఈ రోజు శనివారం వరకు 1,48,342 మంది రైతులకి గాను 263.93 కోట్లు రైతుల ఖాతాల లో జమ చేయటం జరిగిందని ప్రకటన లో జిల్లా కలెక్టర్ తెలియజేశారు.



# హై స్కూల్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ - యోగ దినోత్సవం.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హై స్కూల్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు, యోగ గురువు మహంకాళి ప్రభాకర్ మాట్లాడుతూ యోగను అలవాటు చేసుకోవడం వలన ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. త్రికోణాసనం వృక్షాసనం భుజంగాసనం, పచ్చిమెత్త ఆసనం, స్వర్ణగాసనం లాను క్రమం తప్పకుండ చేయాలని అన్నారు. ప్రతిరోజు నడకతో పాటు యోగ ఆసనాలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎస్ ఏ రాజు, పీ. గేకేందర్ కుమార్, పురం రాజేశ్వర్ రెడ్డి, ఎస్ వెంకటేశ్వర్లు, మంగలి జగన్నాథం, ఎస్ నారాయణ, ఎస్ రాజు, రాజేష్, మల్లీ, కుర్వ రఘు,వాకిటి అశోక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఆదిమానవుల జీవనశైలి ఈ నిలువురాళ్లు ప్రొఫెసర్స్ కేపీ రావు,నిపుణులు జయ శ్రీ, శ్యాంసుందర్, వెదకుమార్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

కృష్ణ మండల పరిధిలోని ముడుమల్ గ్రామంలో ఆదిమానవుల నిలువురాలను డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం పురావస్తు శాఖ విద్యార్థులు మరియు అధ్యాపకులు శనివారం సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా యోగ డే ను పురస్కరించుకొని యోగ ఆసనాలు చేశారు.అనంతరం నిలువు రాళ్ల పరిశోధనలో వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశపు ఆదిమానవుల జీవనశైలి మరియు అంత్యక్రియల ఆచారాలపై ఆధారపడి ఉన్నావని అన్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం నుండి డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ వారు సూర్యోదయం, సూర్య అస్తమయం మరియు వింటర్ సోలి స్టిస్, సమ్మర్ సోలి స్టిస్ ఈక్వినాక్స్ లపై పరిశోధనలు చేశారు. ఈ అధ్యయనాలు మెగాలిథిక్ సమాజాల ఖగోళ విజ్ఞానాన్ని తెలియజేస్తామన్నారు. ఈ స్థలాన్ని సంరక్షించడంలో దాన్ని యునెస్కో ప్రాథమిక వారసత్వ జాబితాలో చేర్చడంలో ప్రముఖ పాత్ర పోషించిన ఇంజనీర్ వేద కుమార్ మణికొండ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నిజాముద్దీన్,జనార్ధన్ రెడ్డి, మీనా కుమారి, కొమురయ్య, శ్రీనివాసులు,డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.



# 1,22,019 మంది రైతు ఖాతాల్లో 133.5 కోట్ల రైతు భరోసా నిధులు జమ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా కింద రూ. 133.5 కోట్లకు పైగా డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారంవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఖరీఫ్ వానాకాలం సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ రోజు వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 1,22,019 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.133,53,84,248= 00 డబ్బులు జమ అయ్యాయని, జిల్లా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.



# మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ యోగా దినోత్సవం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ చందన ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో యోగా ఆసనాలు వేయించారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా ఆరోగ్య పరిరక్షణ జరుగుతుందని, ఏకాగ్రత కుదురుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.
.



# కోటపాటికి ప్రీమియర్ అపార్ట్ మెంట్ వాసులు సన్మానం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్

ప్రముఖ రైతు నాయకుడు కోటపాటి నరసింహం నాయుడును ఇటీవల ప్రో.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన, విస్తరణ సలహా కమిటీ సభ్యునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ ఆర్మూర్ లోని ప్రీమియర్ అపార్ట్ మెంట్ వాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డా.నాగరాజు మాట్లాడుతూ కోటపాటి నిస్వార్థంగా రైతులు, గల్ఫ్ కార్మికులకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా వారికి పదవి రావడం సంతోషకరం ఎందరికో స్ఫూర్తినిస్తున్న కోటపాటి సేవలను ప్రభుత్వాలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో సదానంద్, ఎం.జె.రాజు, రఘు, భూమేశ్వర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




# కెజిబివిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## పిల్లల భవిష్యత్తుకు కొరకు తోడ్పాటు అందిస్తా

సమయజ్యోతి న్యూస్ జూన్ 21 బజార్ హత్నూర్

నేరడిగొండ మండల కేంద్రంలో గల కస్తూరిభాగాంధీ పాఠశాలలో శని వారం నాడు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి రూ. 10 లక్షలతో భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కి ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో వర్షాకాలం సందర్భంగా నీటి వల్ల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే తక్షణమే రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని పిల్లల భవిష్యత్తుకు తన తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

## వైద్యారోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్

క్షయ వ్యాధి నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వైద్యారోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ శనివారం సమీక్ష జరిపారు. క్షయ, హెచ్ఐవీ నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకుని, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు క్షయ వంటి వ్యాధులను నివారించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామగ్రామాన ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్షయ, హెచ్ఐవీ వ్యాధుల నిర్ధారణ కోసం విరివిగా శాంపిల్స్ సేకరించాలని సూచించారు. టీ.బీ సోకినట్లు నిర్ధారణ అయిన వారు క్రమం తప్పకుండా మందులు వాడేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం టీ.బీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో టీ.బీ నియంత్రణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి, నిజామాబాద్ ను టీ.బీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ హితవు పలికారు. వైద్య పరీక్షలలో పాజిటివ్ వచ్చిన వారికి చికిత్సలు అందించడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు, సన్నిహితంగా మెలిగిన వారికి కూడా పరీక్షలు జరపాలని, తద్వారా



ఒకరి నుండి మరొకరికి ఈ వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టేండేందుకు వీలవుతుందని అన్నారు. ప్రతి రోజు కనీసం రెండు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు, శాంపిల్స్ సేకరణ జరపాలని ఆదేశించారు. ముఖ్యంగా క్షయ వ్యాధి సోకేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. శాంపిల్స్ సేకరణలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత గడువు లోపు లక్ష్యానికి మించి శాంపిల్స్ సేకరించేలా ఒక్కో ఆరోగ్య కేంద్రం వారీగా లక్ష్యాలు విధిస్తూ, వాటిని పూర్తి చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. క్షయ వ్యాధి, హెచ్ఐవీ నియంత్రణ కోసం ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, సాధించిన ప్రగతిని వివరిస్తూ సమగ్ర నివేదికలు సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం, జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దేవి నాగేశ్వరీ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి దివ్య ఔషధం యోగ

సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి

ఆరోగ్యానికి దివ్య ఔషధం యోగా అని యోగా అంటే వ్యాయామసాధనా సమాహార రూపమని మహా ముత్తారం మండలం ములుగు పల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ అన్నారు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మోక్ష సాధనలో తొలిమెట్టు అయిన ధ్యానం అంతర దృష్టి లాంటి సాధారణకు యోగ పునాదని దీనిని సాధన చేస్తే నిత్యం ఆరోగ్యంగా ఉంటారని అన్నారు యోగాబ్యాసం ద్వారా మానసిక ప్రశాంత త పొందవచ్చు అన్నారు ఏకాగ్రత సాధనకు యోగ ఏకైక మార్గం అన్నారు స్వామి వివేకానంద 1893 నాటి సర్వమత సమ్మేళనంలో యోగాను ప్రపంచానికి పరిచయం చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితం వలన చాలా వరకు ప్రజలు అనారోగ్యం భారిన పడుతున్నారని నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చునని పేర్కొన్నారు దీర్ఘకాలిక వ్యాధులతో పాటు బీపీ షుగర్ తలనొప్పి కిడ్నీ వ్యాధులు అధిక బరువు అనేక సమస్యలు అదుపులో ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజు యోగా చేయాలని మానసిక ప్రశాంతత పొందాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి వెంకటేష్, విద్యార్థుల చేత యోగాసనాలు చేయించారు. అదేవిధంగా పాఠశాల బయాలజీ ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి యోగ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు సుమారు గంటసేపు యోగా చేసి వివిధ ఆసనాలు వేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆజ్మీర అనిల్ నాయక్ హట్కార్ సకరామ్ నాయక్ కామిడి సతీష్ రెడ్డి సుంకు చంద్రకళ పెనుకుల యాదగిరి గొంతి సుధాకర్ రెడ్డి పిఈ టి పోడేటి వెంకటేష్ ఆశ కార్యకర్త శ్రీలత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా మహిళా శక్తి భవనం గడువులోగా పూర్తి చేయాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో రూ. 5 కోట్ల నిధులతో ఎకరం స్థలంలో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందిరా మహిళాశక్తి భవన నిర్మాణ పనులను ఈ ఏడాది నవంబర్ లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సభ్యులకు మీటింగులు, శిక్షణ వివిధ ప్రభుత్వ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.లిప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టిసిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంట గది, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు మ్యాథ్స్ పాఠ్యాంశాలు బోధించి.. ప్రశ్నలు వేసి.. సమాధానాలు రాబట్టారు. ప్రతి పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదవాలని, అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాలయం ఎస్ఓ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు సునీల్ కుమార్ రెడ్డి పరామర్శ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

మోర్తాడ్ మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలను శనివారము బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ క్షేత్రస్థాయిలో పరామర్శించారు.మండల కేంద్రానికి చెందిన జైడి హన్మండ్లు ఇటీవల గుండె పోటుతో మృతి మృతి చెందగా, ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అనారోగ్యంతో మృతి చెందిన బోగ భూషణ్ వాళ్ళ అమ్మ రాజుబాయ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల దాడిలో గాయపడ్డ రొయ్యల సురేష్ ను, అడవి పందుల దాడిలో గాయపడ్డ మండలంలోని పాలెం కాంగ్రెస్ నాయకుడు బాబురావులను క్షేత్రస్థాయిలో పరామర్శించారు.



# త్వరలోనే సిరిసిల్ల పద్మశాలి భవన్ మార్కండేయ ఆలయ నిర్మాణం పూర్తి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

త్వరలోనే సిరిసిల్ల పట్టణంలో పద్మశాలి భవన్, మార్కండేయ ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి ఆది శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నాంపల్లి లోని చేనేత భవన్ లో పద్మశాలి భవన్ నిర్మాణం పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, సిరిసిల్ల పద్మశాలి సంఘం నాయకులు హాజరవగా, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల పట్టణంలో మధ్యలో ఆగిపోయిన పద్మశాలీల కుల భవనము, మార్కండేయ స్వామి ఆలయం నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా 5 కోట్ల నిధుల విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడడం జరిగిందన్నారు. టెస్కో నుంచి కూడా ఆర్థిక సహాయం అందజేయవలసిందిగా కోరినట్లు తెలిపారు. ప్రస్తుతం పిల్లర్లు పోసిన భవనాన్ని స్లాబ్ వరకు తీసుకువచ్చి, మరో 3 కోట్ల 40 లక్షలతో కళ్యాణ మండపం నిర్మాణం పూర్తిచేసుకుని, అందులో పద్మావతి అమ్మవారి దేవాలయాన్ని నిర్మాణం చేసుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మరో 2 కోట్లతో మార్కండేయ ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని మొత్తం 11 కోట్లతో అన్ని నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు..చేనేతలకు ప్రభుత్వ పక్షాన పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ ఇప్పించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పవర్లూమ్ కార్మికులకు పని కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా తల్లులకు ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ అంత్యోదయ కార్డులను అందజేసినట్లు గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో చేనేత, పవర్లూమ్ కార్మికులకు సంబంధించి ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజా ప్రభుత్వం చూసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వమిచ్చిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మీరు చెప్పింది వింటునట్లు తెలిపారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు రుణమాఫీ చేసిందని అన్నారు.నేతన్నల ఎన్నో ఏళ్ల కల 50 కోట్లతో యారన్ డిపో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేదలకు ఉపయోగపడే ప్రతి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, బీసీ వేల్పర్ అధికారులు బల మాయదేవి, సిరిసిల్ల పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## -అదనపు కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో,**

**జూన్ 21.**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరింత వేగంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు. శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ రెండో దశ ఇండ్లకు సంబంధించిన మార్కింగ్, గ్రౌండింగ్ పనులను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన స్థలాల్లో నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ, పనులపై అధికారులు స్పష్టతతో వ్యవహరించాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) లబ్ధిదారుల ఓటిపి వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, ఇందుకోసం వార్డు స్థాయి అధికారులకు నియోజకవర్గాల వారీగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. పట్టణాల్లో నిర్మాణ పనుల ప్రగతిపై అధికారులందరూ నివేదికలు సమర్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, గృహ నిర్మాణ, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కోడెలకు పచ్చిగడ్డి వితరణకు దాతలు ముందుకురావాలి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి అత్యంత ప్రీతి పాత్రమైన కోడెలకు దాతలు పచ్చిగడ్డి వితరణకు ముందుకురావాలని జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. కోడెలకు దాతలు పచ్చిగడ్డి వితరణ చేసి రాజన్న సేవలో భాగస్వామ్యులు కావాలని ఆకాంక్షించారు. లింగంపేటకు చెందిన పెగ్గర్ల రమేష్ రావు, రైతు ఆధ్వర్యంలో ఏనుగుల అనిల్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి గోశాలకు దాదాపు 1500 కిలోల పచ్చి గడ్డి పంపించారని తెలిపారు. ఇప్పటిదాకా 7500 కిలోల గడ్డిని వితరణ చేశారని వివరించారు. వితరణ చేసిన వారిలో రాజన్న భక్తులు రైతు బిడ్డలు చందరశేఖర్ రావు, రామరావు, బోడపట్ల జలేందర్, ఈగ ప్రవీణ్, మనోహర్ ఉన్నారని పేర్కొన్నారని, వారిని అభినందించారు. గ్రామాలలో ఎవరి వద్ద అయినా మిగులు గడ్డి ఉంటే స్వామి వారి కోడెలకు ఇవ్వాలని జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి కోరారు.

# ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యం

## ఇజ్రాయిల్ దాడులకు అమెరికా పరోక్ష మద్దతు

టెహ్రాన్,జూన్21(సమయజ్యోతి): ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయిల్ భీకర దాడులకు పాల్పడుతోంది. వరుసగా 8వ రోజైన శుక్రవారం కూడా ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య దాడులు కొనసాగుతూనే వున్నాయి. ఇరాన్ అణు, మిలటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులకు తెగబడాలని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్ ప్రభుత్వ సంస్థలు, కేంద్రాలు, మౌలిక వసతులు, ప్రభుత్వ ఆస్తులే లక్ష్యంగా దాడులను మరింత ఉధృతం చేయాల్సిందిగా ఇప్పటికే ఐడిఎఫ్‌కు, ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్‌కు కూడా కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమంతో సంబంధమున్న అన్ని అణు కేంద్రాలు, స్థావరాలు, శాస్త్రవేత్తలపై దాడులు కొనసాగించాల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న లక్ష్యాలకు అదనంగా వీటిని కూడా చేపట్టాలని కోరారు. రాజధాని టెహరాన్‌లో ప్రభుత్వ కేంద్రాలపై దాడులను ఉధృతం చేయాలని మిలటరీని ఆదేశించినట్లు రక్షణ మంత్రి కట్జ్ చెప్పారు. మరోవైపు యుద్ధాన్ని ఆపేందుకు తీసుకోవాల్సిన దౌత్య చర్యలు, నిర్ణయాలపై చర్చించేందుకు జెనీవాలో యురోపియన్ విదేశాంగ మంత్రులు ఇరాన్ విదేశాంగ మంత్రితో చర్చలు జరుపుతున్నారు. బ్రిటీష్ విదేశాంగమంత్రి డేవిడ్ లామీ జర్మనీ, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రులతో కలిసి ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్‌తో భేటీ అయ్యారు. రాబోయే రెండు వారాల్లో దౌత్య పరిష్కారాన్ని కనుగొన డానికే ఈ ప్రయత్నాలన్నీ అని డేవిడ్ వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్ యుద్ధనేరాలకు పాల్పడుతోందని ఇరాన్ మంత్రి అబ్బాస్ విమర్శించారు. ఇప్పటికే జెనీవా వెళ్లిన ఆయన అక్కడ మానవ హక్కుల మండలి సమావేశంలో మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి నిబంధనావళిలో ఆర్టికల్ 2ను ఉల్లంఘించి ఇజ్రాయిల్ ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే, అత్యంత ఆటవికంగా దాడులకు, దూకుడు చర్యలకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ యుద్ధ నేరాలేనని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ ఆ దాడులను సమర్ధవంతంగా తిప్పికొడుతోందని చెప్పారు. విధుల్లో లేని సైనిక సిబ్బంది, సామాన్య పౌరులపై కూడా అత్యంత విచక్షణారహితంగా దాడులు జరపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. టికే యుద్ధం జరుగుతున్నందున ఇక అమెరికాతో అణు చర్చలు జరిపేది లేదని తేల్చి చెప్పారు. ఈ యుద్ధం ఆగనంత కాలం అమెరికాతో చర్చలు జరగవని స్పష్టం చేశారు. దౌత్యానికి, చర్చలకు తావు లేదని అన్నారు. ఇజ్రాయిల్‌ను ఇరాన్ ప్రతిఘటిస్తోంది. ఇజ్రాయిల్‌లోని బీర్షబన్ ప్రాంతంలో ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో పలు భవనాలు నేలమట్టమయ్యాయి.

# కావాలనే బీఆర్ఎస్ నేతల అరెస్టులు : మధుసూదనాచారి

హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి): ప్రజల తరపున ప్రశ్నిస్తున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని రాజకీయ దురుద్దేశంతోనే అరెస్టు చేశారని మండలిలో బీఆర్ఎస్ పార్టీ పక్ష నేత మధుసూదనాచారి విమర్శించారు. కౌశిక్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే ఆయనపై ఎన్నో అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే శని, ఆదివారాలు కోర్టుకు సెలువు రోజులని చూసి కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసిందన్నారు. రెండు రోజులైనా జైల్లో పెట్టాలని కుట్ర చేశారని విమర్శించారు. అక్రమ కేసులను న్యాయ పోరాటం ద్వారా ఎదుర్కొంటామని చెప్పారు. కోర్టుల్లో వరస ఎదురు దెబ్బలు తగిలినా నవ్విపోదురు గాక నాకేమిటీ సిగ్గు అనే రీతిలో ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. హామీల అమలు చేతకాక అక్రమ అరెస్టులకు దిగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కృష్ణుడు కూడా శిశుపాలుడి వంద తప్పులను భరించారని, వరసగా తప్పులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పనిసరిగా ప్రజల చేతిలో శిక్ష తప్పదన్నారు. కౌశిక్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



# ఆషాఢ బోనాలకు రంగం సిద్ధం

## హైదరాబాద్‌లో ఇక సందడిగా జాతర

హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి): ఆషాడ జాతర వచ్చేస్తుంది. గోల్కొంబోనాలతో ఆషాఢ బోనాల జాతర ఆరంభం కానుంది. అమ్మవారిని తమ ఇంటి బిడ్డగా భావించి అత్త ఇంటి నుంచి పుట్టింటికి తీసుకువచ్చి ఎంతో అందంగా అలంకరించి ధూప నైవేద్యాలతో సారే తో తిరిగి అత్తింటి వారికి పంపించేటటువంటి సాంప్రదాయమే ఈ బోనాల పండుగ. అంతేకాకుండా వర్షాలు పడేటటువంటి ప్రారంభం. దీంతో పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునేటటువంటి పండుగ కూడా.. అలాంటి బోనాల పండుగ అతి దగ్గరలోనే ఉంది. ఆషాడ మాసంలోని తొలి ఆదివారం లేదా తొలి గురువారం గోల్కొండ లోని జగదాంబిక ఆలయంలో నిర్వహించే ఉత్సవాలతో బోనాలు మొదలవుతాయి. అప్పటి నుంచి నెల రోజుల పాటు జరిగేటటువంటి ఈ పండుగ ఎన్నో విశేషాలతో కొనసాగుతుంది. ఈ ఏడాది జూన్ 26 నుంచి జూలై 26 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. జూన్ 26న గోల్కొండ బోనాలు ఉత్సవాలతో ప్రారంభమవుతాయి. జూన్ 29న విజయవాడ కనకదుర్గమ్మకు బోనం సమర్పిస్తారు. జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉంటుంది. ఆ తర్వాత రోజు జులై 14న రంగం భవిష్యవాణి.. జులై 20న భాగ్యనగర లాల్ దర్వాజా బోనాల జాతర ఉంటుంది. జులై 21న ఉమ్మడి దేవాలయాల ఘట్టాల ఊరేగింపు నిర్వహించనున్నారు. 24న బోనాల ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయి.నెల రోజులు పాటు జరిగేటటువంటి బోనాలలో భక్తులు రద్దీ నెలకొంటుంది. దేశ విదేశాల నుంచి బోనాల జాతరను చూసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తారు. ఈ విధంగా ఆషాడ మాసం అనగానే హైదరాబాదులో జరిగే బోనాలు జాతరే గుర్తుకొస్తుంది. ఈసారి ఈ బోనాల జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు కూడా సన్నద్ధమవుతున్నారు.

# రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ : సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి): రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్నదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టు చాలా దారుణమని మండి పడ్డారు. ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసులతో వేధిస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. విదేశాల నుంచి వస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని తప్పుపట్టారు. మనోజ్ రెడ్డి అనే వ్యాపారిని బెదిరించిన కేసులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వరంగల్ సుబేదారి పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేశారు. అనంతరం వరంగల్‌కి తరలించారు. ఎమ్మెల్యే తరచూ బెరదింపులకు దిగుతున్నాడని, రూ.50 లక్షలు ఇవ్వాలని బెదిరిస్తున్నారని మనోజ్‌రెడ్డి భార్య కట్టా ఉమాదేవి హనుమకొండ సుబేదారి పోలీసులకు ఏప్రిల్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై 308(2), 308(4), 352 బీఎన్ఎస్ సెక్షన్ల కింద సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# సీఎం రేవంత్‌వి చిల్లర రాజకీయాలు : దాసోజు శ్రవణ్

హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి): సీఎం రేవంత్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలపై నరనరాన విషం నింపుకుని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. మోదీని నొప్పించకుండా.. చంద్రబాబును మెప్పించాలి అనే ధోరణితో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. మిడిమిడి జ్ఞానంతో మిడతలా ఎగిసిపడుతున్నాడు. తెలంగాణకు శాపంగా మారాడు రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రజల గురించి రేవంత్ రెడ్డికి పట్టదా..? చంద్రబాబుకు రేవంత్ రుణపడి ఉండాలి తప్పు లేదు. కొడంగల్‌లోనో, నీ ఫార్మ్ హౌజ్‌లో చంద్రబాబు గుడి కట్టుకో తప్పులేదు. చంద్రబాబు గురించి గోదావరి ,కృష్ణా జలాలను ఫణంగా పెడితే మాత్రం రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెడుదాం జాగ్రత్త అని దాసోజు శ్రవణ్ హెచ్చరించారు. బుద్ధి జ్ఞానం లేకే రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు నీళ్ల పట్ల చిత్తశుద్ధి లేదంటున్నాడు. కేసీఆర్‌కు నీళ్లపై శ్రద్ధ లేకుంటే తెలంగాణ ఇంత సస్య శ్యామలం అయ్యేదా..? కేసీఆర్ హయంలో తెలంగాణలోని 86 శాతం సాగు యోగ్యమైన భూమిగా మారింది. రేవంత్ హయంలో 2 శాతం తగ్గింది. కేసీఆర్ గోదావరి జలాలను వాడుకుని తెలంగాణను సస్యశ్యామలం చేశాక రాయలసీమకు నీళ్లివ్వాలి అన్నాడు. ఇందులో తప్పు ఏం ఉంది..? అపెక్స్ కౌన్సిల్‌లో కేసీఆర్ చేసిన వాదనలు రేవంత్ రెడ్డి తప్పుగా ప్రచారం చేస్తున్నారు. ఎజెండా నెంబర్ 5ను ఉద్దేశపూర్వకంగా రేవంత్ విస్మరించి ఎజెండా 1 గురించి మాట్లాడుతున్నారు. తెలంగాణ అనుమతి లేకుండా ఏపీలో గోదావరి ప్రాజెక్టులకి అంగీకరించమని కేసీఆర్ స్పష్టం చేశారు. 2020 అక్టోబర్ 2న అప్పటి జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ కు రాసిన లేఖలో సముద్రం లో కలుస్తున్న 3 వేల టీఎంసీ ల్లో 1950 టీఎంసీలు తెలంగాణ కు కేటాయించాలని కేసీఆర్ కోరారు. గోదావరి లో హక్కుగా ఉన్న 968 టీఎంసీలకు తోడు 1950 టీఎంసీలు కావాలని అంటే దాదాపు 3 వేల టీఎంసీలు కావాలని కోరారు. వెయ్యి టీఎంసీలు చాలు అంటున్న రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి కాదా..? నీ తాత జాగీరా రేవంత్ రెడ్డి వెయ్యి టీఎంసీలు చాలు అనడానికి. చంద్రబాబును అడుక్కుంటావా..? అని దాసోజు శ్రవణ్ నిలదీశారు. 2023లో హరీష్ రావు కేంద్రానికి రాసిన లేఖను కళ్లు పెద్దవి చేసుకుని చూడు రేవంత్ రెడ్డి వాస్తవాలు తెలుస్తాయి. 2017 జూన్ 26న కృష్ణా జలాల్లో వాటా కోసం మరో లేఖ కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం రాసింది. 299 టీఎంసీలు తాత్కాలిక అవగాహన మాత్రమే.. ఫైనల్ అగ్రిమెంట్ కాదు. ఇది రేవంత్‌కు కూడా తెలుసు. సెక్షన్ 3 ప్రకారం కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదన జరగాలని 32 సార్లు లేఖలు రాసి కేసీఆర్ చివరకు విజయం సాధించారు అని శ్రవణ్ గుర్తు చేశారు.



# జీహెచ్ఎంసీలో ఒకేసారి 27మంది బదిలీ

హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి): టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రక్షాళన మొదలుపెట్టారు జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ బల్దియాలో టౌన్ ప్లానింగ్‌లో ఒకేసారి 27 మంది అధికారులను బదిలీ చేస్తూ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆకస్మిక బదిలీలతో టౌన్ ప్లానింగ్ అధికారులు షాక్ అవుతున్న పరిస్థితి. ఆరు జోన్ల పరిధిలో భారీగా అధికారుల బదిలీలు జరిగాయి. ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ అధికారులపై ఫిర్యాదులతో ఫోకస్ పెట్టిన కమిషనర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.




# అరెస్టులను ప్రశ్నిస్తున్నందుకు సిగ్గుండాలి : బల్మూరి వెంకట్

హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి): హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ఖండిస్తున్నందుకు సిగ్గుండాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. పైసల దందాలో కౌశిక్‌రెడ్డి అరెస్ట్ అయ్యారని ఎద్దేవా చేశారు. కేటీఆర్, హరీష్‌రావు ఒక్క దొంగకి సపోర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి ఏమైనా ఉద్యమం చేశారా అని ప్రశ్నించారు. పైసల కోసం క్రషర్ వాళ్లని బ్లాక్‌మెయిల్ చేసినందుకు కౌశిక్‌రెడ్డిని తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారని చెప్పారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. కౌశిక్‌రెడ్డిది బ్లాక్‌మెయిల్ చరిత్ర అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆరోపించారు. ప్రజలను మోసం చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని విమర్శించారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి కౌశిక్‌రెడ్డి చాలా పైసలు తీసుకున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దొంగలను బయట దేశాలకు పంపించినట్లుగా కౌశిక్‌రెడ్డిని కూడా దేశం దాటించాలని చూశారని ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడారు. తమ ఎమ్మెల్యే బ్లాక్ మెయిలర్ అని హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు బాధ పడుతున్నారని చెప్పారు. కౌశిక్‌రెడ్డిని గెలిపించినందుకు చాలా బాధపడుతున్నారని పేర్కొన్నారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. కేటీఆర్, హరీష్‌రావులు దొంగలకు సపోర్ట్ చేయొద్దని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హితవు పలికారు. మీరు చేసిన దొంగతనాలు బయట పడతాయని బావ బామ్మర్దులు బనకచర్ల విషయంలో ముందుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బనకచర్ల విషయంలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డితో లోపాయికారి ఒప్పందాలు చేసుకుంది మీరు కాదా అని ప్రశ్నించారు. బావ బామ్మర్దులకు దమ్ము ధైర్యం ఉంటే బనకచర్ల విషయంలో ప్రమాణం చేయాలని బల్మూరి వెంకట్ సవాల్ విసిరారు. వాసాలమర్రిలో ఆగమ్మకు ఇల్లు ఇస్తామని మాజీ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని.. ఆ హామీ ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ పేపర్ టైగర్ అని ఎద్దేవా చేశారు. ఆగమ్మకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వెల్లడించారు.



# ఎడ్‌సెట్ ప్రవేశ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి): బీఈడీ కోర్సులో ప్రవేశానికి నిర్వహించిన తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, కాకతీయ వర్సిటీ ఉపకులపతి కె.ప్రతాప్‌రెడ్డి తదితరులు ఫలితాలను విడుదల చేశారు. 32,106 మంది ఎడ్‌సెట్ పరీక్ష రాయగా 30,944 మంది (96.38శాతం) ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ ర్యాంక్ గణపతిశాస్త్రి(హైదరాబాద్) 126 మార్కులు, రెండో ర్యాంకు శరత్‌చంద్ర (హైదరాబాద్) 121 మార్కులు, మూడో ర్యాంకు నాగరాజు (వరంగల్) 121 మార్కులు సాధించారు.

# జేబులు నింపుకోవడానికే బనకచర్ల ప్రాజెక్ట్

## ముందు పోలవరం పూర్తి చేసి చూపండి

## మాజీ ఎంపి హర్షకుమార్ సంచలన వ్యాఖ్యలు

**అమలాపురం,జూన్ 21(సమయజ్యోతి):**

పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలమధ్య వివాదం నడుస్తోంది.. తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుండా.. ఏపీ ఎలా ఈ ప్రాజెక్టు నిర్మిస్తుందని తెలంగాణ సర్కార్ ప్రశ్నిస్తోంది.. ఈ వ్యవహారాన్ని కేంద్రం దృష్టికి కూడా తీసుకెళ్లారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అయితే, అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ బనకచర్లపై సంచలన ఆరోపణలు చేశారు.. జేబులు నింపుకోవడానికే 81 వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు చేపడుతున్నారని విమర్శించారు. ముందు పోలవరం పూర్తి చేయకుండా.. బనకచర్ల ప్రాజెక్టు ఎందుకు అంటూ ప్రశ్నించారు. మరోవైపు, రాజధాని అమరావతిలో 90 శాతం భూములు ఖాళీగా పెట్టుకున్నారని వ్యాఖ్యానించారు. రాజమండ్రిలో మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ విధానాలు సరిగా లేవని విమర్శించారు. యోగా డే పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా చేశారని, ప్రధాని నరేంద్ర మోడీ మెప్పు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తాపత్రయ పడుతున్నారని ఆరోపించారు అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్..

# ప్రజల నెత్తిన 500 కోట్లకు ఎపి ఇవి ఎన్‌ఫ్రా టోపీ

## రెండింతల డబ్బుల ఆశతో మోసపోయిన

## ప్రజలుసైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్,జూన్ 21(సమయజ్యోతి):**

పెట్టుబడి పేరుతో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. బై బ్యాక్ పాలసీ ద్వారా అనతి కాలంలోనే ఒకటికి రెండింతలు డబ్బులు ఇస్తామంటూ చెప్పి బాధితులను నట్టేటా ముంచేశారు. ఏవీ ఇన్ఫ్రాక్రాన్ పేరిట ఈ భారీ మోసం చేశారు. దీంతో బాధితులు సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఏవీ ఇన్ఫ్రా ఛైర్మన్ విజయ్ గోగుల.. మాదాపూర్ కేంద్రంగా బై బ్యాక్ పేరుతో వసూళ్లు చేపట్టాడు. ఏవీ ఇన్ఫ్రాలో పెట్టుబడి పెట్టిన వారికి డబుల్ అమౌంట్ ఇస్తామని ఇవ్వకపోతే ల్యాండ్ రిజిస్ట్రేన్ చేస్తామని హామీ ఇచ్చాడు. నారాయణఖేడ్, యాదగిరిగుట్ట, బుదేరా తదితర ప్రాంతాల్లో వెంచర్లు ఉన్నాయంటూ నమ్మించాడు. 18 నెలలకు 50శాతం అదనంగా ఇస్తానని చెప్పి చేతులు ఎత్తేశాడు. తీరా అడిగితే 18 నెలల తర్వాత ఇంకో ప్రాజెక్ట్ ఉంది అక్కడ ఇస్తాను అంటూ దాటవేసే ప్రయత్నం చేశాడు ఛైర్మన్ విజయ్. గట్టిగ అడిగితే.. బ్లాంక్ చెక్కులు ఇస్తూ తప్పించుకొని తిరుగుతున్నాడు. దుర్గం చెరువు దగ్గర ఏవీ ఇన్ఫ్రా కార్యాలయం కేంద్రంగా దందా ప్రారంభించాడు. సుమారుగా రూ. 500 మందికి వరకు బాధితులు ఉన్నారు.. రూ.500 కోట్ల వరకు మోసానికి పాల్పడినట్లు తెలుస్తోంది. రాజు అనే వృద్ధుడు ఏకంగా రూ.84 లక్షల పెట్టుబడి పెట్టాడు.. ప్రస్తుతం విజయ్ పై మాదాపూర్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదైంది. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్లు

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్,జూన్ 21(సమయజ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డయాలసిస్ పేషెంట్లకు చేయుత పెన్షన్లు ఇవ్వడానికి సిద్ధమైంది. మే నెలలో 4021 మంది డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేసింది. డయాలసిస్ పేషెంట్లకు నెలకు ప్రభుత్వం రూ.2016 మంజూరు చేసింది. బీఆర్ఎస్ హయాంలో కేవలం 4011 మందికి మాత్రమే డయాలసిస్ పేషెంట్లకు ఆసరా పింఛన్లు వచ్చేవి. ఒక్క మే నెలలోనే అంతకు మంచి పెన్షన్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసింది.మంత్రి సీతక్క చొరవతో నూతన లబ్దిదారులని ప్రభుత్వం ఎంపిక చేస్తోంది. మొదటగా డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లు మంజూరు చేయడానికి ఒకే చెప్పింది. త్వరలో హెచ్ఐవీ పేషెంట్లకు కూడా పెన్షన్లు ఇవ్వడానికి ఆమోదించింది. తమకు పెన్షన్లు మంజూరు చేయాలని ఇప్పటికే 13 వేల మంది హెచ్ఐవీ భాదితులు దరఖాస్తు చేసుకున్నారు. త్వరలో అన్నిరకాల నూతన పెన్షన్‌దారులను ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ఆర్థిక శాఖ అనుమతులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కోరింది. అనుమతులు రాగానే నూతన పెన్షన్లు ఇవ్వనుంది. పింఛన్ల కోసం నెలకు రూ.993 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

# కొనసాగుతున్న రైతుభరోసా నగదు జమ

## 9ఎకరాల వరకు ఉన్నవారికి నగదు బదిలీ

**హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి):**

అన్నదాతలను ఆర్థికంగా ఆదుకునేందుకు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి నగదును జమ చేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా 9 ఎకరాల వరకు ఉన్న రైతులకు నగదు జమ అయ్యింది. రైతు భరోసాలో భాగంగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేస్తోంది. గత కొద్దిరోజుల నుంచి ఎకరాల వారీగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. శుక్రవారం 7 ఎకరాల వరకు పొలం ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ఇందుకోసం ప్రభుత్వం 905.89 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు.శనివారం 9 ఎకరాల వరకు పొలం ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ప్రభుత్వం ఇప్పటి వరకు 66.19 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. గురువారం నాడు 4,43,167 మంది రైతుల ఖాతాల్లో రైతు ఇభరోసా నిధులు జమ చేసింది. భూమి పరంగా .. 106 లక్షల ఎకరాలకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# మరోమారు ప్రణీత్ రావు విచారణ

**హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు మరోసారి విచారించారు. 5 గంటల పాటు ప్రణీత్ రావును సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఉదయం 11గంటలకు హాజరయిన ప్రణీత్ రావు...విచారణ ముగిసిన తర్వాత సాయంత్రం 4గంటలకు తిరిగి వెళ్లిపోయారు. ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారు, అప్పటి పోలీసు ఉన్నతాధికారుల ప్రమేయం ఈ వ్యవహారంలో ఏ మేరకు ఉందనే కోణాల్లో విచారణ కొనసాగినట్లు సమాచారం.

# ఎన్నికల సిసి ఫుటేజీ ఇవ్వడం కుదరదు

## రాహుల్ డిమాండ్‌ను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ,జూన్ 21(సమయజ్యోతి):**

లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని ఎన్నికల సంఘ వర్గాలు త్రోసిపుచ్చింది. పోలింగ్ సందర్భంలోని సీసీ టీవీ ఫుటేజ్ బహిరంగ పర్చాలన్న రాహుల్ డిమాండ్ సరైందికాదని కూడా ఇసి అభిప్రాయం వ్యక్తం చేసింది. ఓటర్ల గోప్యత, వారి భద్రతా సమస్యలకు సంబంధించి ప్రజాప్రాతినిధ్య చట్టం 1950/1951లో నిర్దేశిరచిన చట్టపరమైన స్థితికి, సుప్రీంకోర్టు ఆదేశాలకు ఇది విరుద్ధమని చెబుతున్నారు. ఏదైనా సమూహం లేదా వ్యక్తి, ఓటర్లను సులభంగా గుర్తించడానికి వీలుగా ఫుటేజ్‌ను బహిర్గత పర్చడంవల్ల ఓటు వేసిన ఓటర్లు, ఓటు వేయని వారు ఇద్దరూ సామాజిక వ్యతిరేకుల ఒత్తిడి, వాళ్ల నుంచి వివక్ష, బెదిరింపులకు గురవుతారని తెలిపింది. అంతేకాదు, ఉదాహరణకు ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీకి ఒక నిర్దిష్ట బూత్‌లో తక్కువ ఓట్లు వస్తే, అఅ÷ు ఫుటేజ్ ద్వారా ఏ ఓటరు ఓటు వేశారో, ఏ ఓటరు ఓటు వేయలేదో సులభంగా గుర్తించగలుగుతుంది. ఆ తర్వాత, ఓటర్లను వేధించవచ్చు లేదా బెదిరించవచ్చు అని ఎన్నికల సంఘం వర్గాలు అంటున్నాయి. కాగా, తాజాగా జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన సీసీ ఫుటేజీలను బహిరంగ పర్చాలని రాహుల్, కేంద్ర ఎన్నికల సంఘాన్ని రాహుల్ డిమాండ్ చేశారు. ఇలా ఉండగా, ఎన్నికల ఫలితంపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే సదరు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీటీవీ కెమెరా రికార్డింగ్‌లు, వెబ్ కాస్టింగ్ , వీడియో ఫుటేజ్‌లను తొలగించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. దీనికి సంబంధించి ఆయా రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులకు మే 30న ఎన్నికల సంఘం లేఖలు పంపింది. ఈ నేపథ్యమే ప్రస్తుత చర్చకు దారితీసింది. అయితే, ఈ విషయంపై రాహుల్ గాంధీ తన స్టాండ్‌ను పలు సందర్భాల్లో సమర్థించుకుంటున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని, ప్రజాస్వామ్యం రిగ్గింగ్‌కు గురైందని ఆరోపిస్తున్నారు. బీజేపీ ఓడిపోయే అవకాశం ఉన్నప్రతి చోట ఇలాగే జరుగుతోందని.. త్వరలో బీహార్‌లోనూ ఆ పార్టీ ఇదే చేయబోతుందని రాహుల్ జోస్యం చెబుతున్నారు.

# క్వారీ యజమానికి బెదిరింపులు

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్..14 రోజుల రిమాండ్

**హనుమకొండ,జూన్21(సమయజ్యోతి):**

క్వారీ యజమాని మనోజ్ రెడ్డిపై బెదిరింపు కేసులో అరెస్టయిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి కాజీపేట రైల్వే కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. ఇరు వాదనలు విన్న జడ్జి నాగలీల సుస్మిత 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు కౌశిక్ రెడ్డిని ఖమ్మం జైలుకు తరలించారు. పటిష్ట భద్రత నడుమ కౌశిక్ రెడ్డిని ఖమ్మం తరలించనున్నారు. అర్ధరాత్రి అరెస్ట్ అనంతరం.. ఉదయం నుంచి సుబేదారి పీఎస్ దగ్గర హైడ్రామా కొనసాగతోంది. క్వారీ యజమాని మనోజ్ రెడ్డి కుటుంబ ఇప్పటికీ భయపడుతోందని ప్రభుత్వ అడ్వకేట్ తెలిపారు. మరోవైపు.. ఇది కక్ష సాధింపు కేసు గానే పరిగణించాలంటూ బీఆర్ఎస్ లీగల్ టీం వాధించింది. మొదట ఎఫ్ఐఆర్‌లో నాన్ బెయిలబుల్ సెక్షన్లు లేవంటూ డిఫెన్స్ లాయర్ వాదించారు. 308 సెక్షన్ 4ని తర్వాత మార్చి ÷వ్ చేయడంతో నాన్ బెయిలబుల్ కేసుగా మార్చారని లీగల్ టీం కోర్టుకు వెల్లడించింది. కక్ష సాధింపు కేసు అయినందున పాడి కౌశిక్ రెడ్డికి రిమాండ్ విధించవద్దని.. లీగల్ టీం వాదించింది. ఇరు వాదనలు విన్న కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. అంతకుముందు బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యేను హన్మకొండ సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అక్కడి నుంచి వరంగల్ జిల్లా సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కమలాపూర్ మండలంలో గ్రానైట్ క్వారీ వ్యాపారిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఎమ్మెల్యేపై సెక్షన్ 308(2), (4), 352 కింద కేసు నమోదు అయ్యింది. మరోవైపు అక్రమంగా గ్రానైట్ క్వారీని నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తే అరెస్టులు చేస్తున్నారని, ఇదంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న నాటకం అంటూ కౌశిక్ రెడ్డి ఆరోపించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కోర్టులో హాజరుపరచే ముందు.. వైద్య పరీక్షల కోసం ఎంజీఎంకు తరలించారు. ఆస్పత్రిలోకి వెళ్లే ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు.. ఈ కాంగ్రెస్ సర్కార్ 20శాతం కమిషన్ సర్కార్.. పోలీస్ ఆఫీసర్ల దగ్గర కమిషన్స్ తీసుకుంటున్నారు ఎమ్మెల్యే నాగరాజు.. అక్రమ మైనింగ్ చేస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై చర్యలు తీసుకోకపోవడం హాస్యస్పదం..' అని వ్యాఖ్యానించారు. వైద్య పరీక్షల అనంతరం కట్టుదిట్టమైన భద్రత మధ్య కాజీపేట లోని రైల్వే కోర్టులో హాజరుపరిచారు. రైల్వే కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. పాడి కౌశిక్ రెడ్డి క్వారీ యజమానిని భయభ్రాంతులకు గురి చేశాడు.. కౌశిక్‌ను డిమాండ్ చేయాలంటూ ప్రభుత్వ న్యాయవాది వాదించారు. పాడి కౌశిక్ రెడ్డి బెదిరింపులతో మనోజ్ రెడ్డి కుటుంబం భయంతో ఉందని తెలిపారు. ఇది కక్ష సాధింపు కేసు గానే పరిగణించాలంటూ బీఆర్ఎస్ లీగల్ టీం వాదించింది. .

# హామీ మేరకు రైతుభరోసా నిధులు విడుదల

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి):**

రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధుల జమ కొనసాగుతోంది. ఇచ్చిన హామీ మేరకు నిధులును జమ చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ముందుంటుందని అన్నారు. అన్నదాతలకు సకాలంలో వ్యవసాయ పెట్టుబడి అందేలా చేస్తున్నామని అన్నారు. శనివారం 9 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. ఆరు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.7,770.83 కోట్లు జమ చేసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారాస హయాంలో రైతుబంధు నిధుల విడుదల నెలలపాటు సాగేదని విమర్శించారు. 'మేం వేగంగా రైతు భరోసా ఇస్తుంటే భారాస నేతలు డ్రామాలు చేస్తున్నారు. ఓఆర్ఆర్ లోపల సాగు భూములను గుర్తించి వాటికీ రైతు భరోసా ఇస్తాం. పంట సాగయ్యే ప్రతి భూమికి రైతు భరోసా చెల్లిస్తాం. కోతల ప్రభుత్వమనే భారాస పార్టీని ప్రజలు తిరస్కరించారు. భారాస ప్రభుత్వం రుణమాఫీని ఎన్నేళ్లలో చేసిందో గుర్తు చేసుకోవాలి' అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.



# హైదరాబాద్‌లో ముగ్గురు బైక్ దొంగల అరెస్ట్

## మూడు టూ వీలర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి):**

హైదరాబాద్ లో బైక్ దొంగలు రెచ్చిపోతున్నారు. నగరంలోని పలు చోట్లు పార్కింగ్ చేసిన బైకులను చోరీచేసి వచ్చిన డబ్బుతో ఎంజాయ్ చేస్తున్నారు. శనివారం బంజారా హిల్స్ పోలీసులు ముగ్గురు బైకు దొంగలను అరెస్టు చేశారు. వారి నుండి చోరీకి గురైన పదమూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిమ్మతి శ్రీకాంత్ (32), నవీన్ (22) వివిధ సినిమా షూటింగ్‌లలో దినసరి కూలీలుగా పనిచేస్తున్నారు. నగరంలోని ప్రాంతాల్లో ఇద్దరూ నిరంతరం బైక్‌లను చోరీ చేస్తున్నారు. మూడవ నిందితుడు షేక్ కలీమ్‌కు ఈ బైకులను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. శ్రీకాంత్ అనే నిందితుడు 2020 నాటి నుంచి పదే పదే బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నాడని పోలీసులు చెప్పారు. హైదరాబాద్ సిటీలోని వివిధ పోలీస్ స్టేషన్లలో శ్రీకాంత్ పై ఇప్పటికే ఐదు కేసులున్నాయి. చోరీకి గురైన బైక్‌లపై బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బేగంపేట, గోపాలపురం, బోరబండ, మేడ్చల్, పేట్ బషీర్‌బాగ్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

# కడప కమిషనర్‌కు మేయర్ షోకాజ్ నోటీసు

**కడప,జూన్21(సమయజ్యోతి):**

కడప మున్సిపల్ కమిషనర్ సహా ఏడుగురు ఉద్యోగులకు మేయర్ సురేశ్ బాబు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. విధులు సరిగా నిర్వహించలేదని, వారంలో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. శుక్రవారం మేయర్ అధ్యక్షతన కడప కార్పొరేషన్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఈ ఏడుగురు ఉద్యోగులు హాజరుకాలేదు. దీంతో మేయర్ సురేశ్ బాబు వారికి షోకాజ్ నోటీసులు పంపారు. సమావేశానికి ఎందుకు రాలేదో సరైనా వివరణ ఇవ్వాలని తెలిపారు.

# పహాడీషరీఫ్ పరిధిలో భారీ అగ్నిప్రమాదం

## డెకరేషన్ గోదాములో మంటలు

**హైదరాబాద్,జూన్21(సమయజ్యోతి):**

రాచకొండ కమిషనరేట్ పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి వాదియే ముస్తఫా కాలనీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పెళ్లి మండపాలలో డెకరేషన్ కు ఉపయోగించే సామగ్రి గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు అలుముకున్నాయి. పొగలను గమనించిన స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. గోదాం వద్దకు వెళ్లి చూడటంతో అప్పటికే మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్నాయి. విషయాన్ని పహాడ్ షరీఫ్ పోలీసులకు చెప్పడంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. మంటలు అదుపు చేశారు. అప్పటికే స్థానికంగా ఉండే కొందరు గోదాంలో నుంచి సామాన్లను బయటకు చేర్చే ప్రయత్నం చేశారు.అప్పటికే.. గోదాంలో చాలా సామగ్రి అగ్నికి ఆహుతి అయ్యింది. గోదాంలో మంటలు అంటుకోవడానికి కారణం షార్ట్ సర్క్యూట్ అని స్థానికులు అంటున్నారు. గోదాంలో మంటలు చెలరేగడానికి కారణం షార్ట్ సర్క్యూట్ అయి ఉంటుందా లేదా? ఇంకా ఏదైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.. తమకు బస్తీలో ఎలాంటి సౌకర్యాలు లేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదం జరిగినప్పుడు ఎవరూ సమయానికి స్పందించడం లేదని అంటున్నారు. ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని జీవిస్తున్నామన్నారు. అధికారులకు సమాచారం అందించిన గంటన్నరకు ఇక్కడికి చేరుకున్నారని ఆరోపించారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బ్యాంకర్లను ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో శనివారము ఆయన బ్యాంకర్లతో మార్చి 31, 2025 త్రైమాసిక డీసీసీ, డీ.ఎల్.ఆర్.సి. సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమున్న చోట నూతన బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని, 500 ఇండ్ల ఉన్న ఆవాసాలలో మొత్తం 323 బ్యాంకింగ్ అవుట్ లెట్ లను జిల్లాలో ఏర్పాటు చేశామని, జిల్లాలోని బ్యాంకులు డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలని, క్యూఆర్ కోడ్ లేని వ్యాపారస్థులను గుర్తించి వారికి ఆ సదుపాయాల కల్పనతో బ్యాంకు ఖాతా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. జన ధన్ బ్యాంక్ ఖాతాదారులందరు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, పి.ఎం.జె.జె.బీ.వై పథకాలలో నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. పబ్లిక్ ఔట్ రీచ్ కార్యక్రమాల్లో వీటి పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రజలలో ఆర్థిక అక్షరాస్యత పెంచే విధంగా అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1519 కోట్ల రూపాయల పంట రుణ లక్ష్యానికి 1093 కోట్లు, 196 కోట్ల రూపాయల వ్యవసాయ టర్మ్ రుణాలకు గాను దాదాపు 554 కోట్ల రుణాలు అందించామని అధికారులు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న పంట రుణ లక్ష్యాలను నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ఎం.ఎస్.ఎం. ఈ రంగానికి నిర్దేశించిన లక్ష్యంలో కేవలం 59 శాతం మాత్రమే రుణాలు పంపిణీ చేయడం జరిగిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెద్ద ఎత్తున చిన్న సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సహించేలా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో విద్య రుణాల పంపిణీ 16 శాతం, ఇంటి నిర్మాణ రుణాల పంపిణీ 70 శాతం మాత్రమే చేరుకోవడానికి గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులో అందించే వివిధ విద్య రుణాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జూన్ 16 నాటికి 82 స్వశక్తి సంఘాలకు 8 కోట్ల 17 లక్షలు, మెప్మా కింద 118 సంఘాలకు 14 కోట్ల 50 లక్షల బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సెర్ప్ రుణాల పంపిణీ వేగవంతం చేయాలని, ఎం.సి.పి లను త్వరగా బ్యాంకులకు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు వివిధ పథకాల క్రింద యువతకు రుణాలు అందించాలని, 2024-25 సంవత్సరంలో స్టాండ్ అప్ ఇండియా క్రింద 16 యూనిట్లకు 2 కోట్ల రుణాలు మంజూరు చేశామని, ముద్రా రుణాల కింద 8 వేల 220 మంది లబ్ధిదారులకు 101 కోట్ల 24 లక్షల రుణాలు పంపిణీ జరిగినట్లు, పీ.ఎం.ఎఫ్.ఎం.ఈ క్రింద 63 దరఖాస్తులను ఆమోదించామని తెలిపారు. కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తూ ఉపాధి కల్పించే దిశగా యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించిందని, దీనికోసం వచ్చే ఐదు సంవత్సరాల కాలానికి 13 వేల కోట్లు నిధులను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పీఎం విశ్వకర్మ పథకం పట్ల విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, జిల్లాలో ఇప్పటి వరకు 343 దరఖాస్తులకు నిబంధనల ప్రకారం పథకం మంజూరు చేసామని, పెండింగ్ ఉన్న 753 దరఖాస్తులను పక్కకు ఇచ్చేసి అర్హులకు పథకం అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరం సంబంధించి వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక రుణ ప్రణాళిక మొత్తం 4 వేల 890 కోట్ల రూపాయల రుణాల పంపిణీ లక్ష్యంగా తయారు చేయడం జరిగింది. వీటిలో భాగంగా 92 వేల 428 మంది రైతులకు దాదాపు 1700 కోట్ల పంట రుణాల పంపిణీ, 22 వేల 525 మంది రైతులకు 1006 కోట్ల వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ, 10082 మంది రైతులకు 277 కోట్ల వ్యవసాయాధారిత రుణాల పంపిణీ,ఎం.ఎస్.ఎం.ఈ. రంగానికి 612 కోట్ల 30 లక్షల లక్ష్యంగా నిర్దేశించడం జరిగింది. సమావేశంలో ఆర్.బి.ఐ ప్రతినిధి



వి.సాయితేజ్ రెడ్డి, డిడిఎం నాబార్డు దీలిప్ చంద్రా, యూ.బి.ఐ రీజనల్ హెడ్ డి. అపర్ణ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ టి.మల్లిఖార్జున్ రావు, డి.ఆర్.డి.ఓ. శేషాద్రి, డి.వి.హెచ్.ఓ.రవీందర్ రెడ్డి జి.ఎం.డి.ఐ.సి. హనుమంతు, ఈ.డి.ఎస్ సి కార్పొరేషన్ స్వప్న, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిత్యం యోగ సాధన తో సంపూర్ణ ఆరోగ్యం

## ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

నిత్యం యోగసాధనతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. ఆయన,నిజామాబాద్ జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ జె.గంగాదాస్ ఆధ్వర్యంలో పట్టణం లోని శ్రీరామ గార్డెన్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఏ దన్ పాల్ సూర్య నారాయణ గుప్తా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, జిల్లా అధికారులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, జిల్లా క్రీడల అధికారి, జిల్లా యోగ అసోసియేషన్ ప్రతినిధులు, భారత స్వాభిమాను ట్రస్ట్, పతంజలి ప్రతినిధులు, ఆయుష్మన్ యోగ థెరపీ, ఆరోగ్య రక్ష, జెసిఐ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యోగ గురువులు, యోగ సాధకులు, సీనియర్ సిటిజన్ ప్రతినిధులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. స్వచ్ఛంద సంస్థలు రెడ్ క్రాస్, రిలయన్స్, అల్ట్రా టెక్ సిమెంట్ ప్రతినిధులు రాగి అంబలి, పండ్లు, నీళ్లు అందించారు. విద్యార్థులకు బహుమతులు అందచేసి.. ముఖ్యులకు సన్మానం చేశారు.



# అంతర్జాతీయ యోగ దినోత్సవం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ భాష్యం పాఠశాలలో యోగాసనాలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ భూస రత్నాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పాల కేంద్రం పాలకవర్గం ఎంపిక

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ పాల కేంద్రం చైర్మన్ గా వెన్నమనేని నారాయణరావు ఏడోసారి, డైరెక్టర్లుగా దొంతినేని మాధవరావు, వెన్నమనేని రా%శీ%చందర్ రావు, అన్నమేని అంజయ్య, అన్నమేని రవి, చెక్కపెల్లి ఆంజనేయులు, నిమ్మల అంజయ్య, వంగ దేవయ్య, అన్నమేని రాజు, రేపాక కిషన్, వ%శీ%గపెల్లి రాజేష్, అనమేని నరేశ్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సెక్రెటరీ రాజేష్, సూపర్వైజర్ కనమేని ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



# కాలనీ నీటి కొరత తీర్చడానికి బోర్ వెల్

## కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

రామచంద్రాపురం డివిజన్ కాకతీయ నగర్ లో నూతన బోర్ వెల్ వేయుటకు శనివారం భూమిపూజ చేసినట్లు కార్పొరేటర్ పుష్పానగేష్ తెలియ చేశారు కాకతీయ నగర్ లో గతంలో నిర్వహించిన బస్తీ దర్శన్ లలో కాలనీ లో తీవ్ర నీటి కొరత ఉందని కాలనీ అసోసియేషన్ సభ్యులు తెలిపినందున బోర్ వేయుంచుటకై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినట్లు కార్పొరేటర్ దంపతులు తెలిపారు కాలనీ సోసైటీ కార్యాలయం ఆవరణలో హెచ్ఎండిఏ డిపార్ట్మెంట్ ద్వారా బోర్ వెల్ వేయిస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు సాగర్ మాజీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నరేంద్రబాబు ఆర్థిక కార్యదర్శి ఉమాశంకర్ రెడ్డి రవితేజ శంకర్ నాయక్ కృష్ణ ఎస్ఎంరవి మునిదర్ అంజద్ ఖాన్ సలాం రావిరమేష్ శేషారెడ్డి కలీం కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు




# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

## విశాఖ యోగాంధ్ర సూపర్ హిట్ - స్వర్ణాంధ్ర 2047 సాధనలో యోగాకు భాగస్వామ్యం

## ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం విజయవంతం - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి

**విశాఖపట్టణం,జూన్21(సమయజ్యోతి):**

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'యోగా దినోత్సవం రోజు విశాఖలో రికార్డు సృష్టించబోతున్నాం. 1.44 లక్షల మంది యోగా శిక్షకులు ఈ కార్యక్రమంలో నమోదు చేసుకున్నారు. శుక్రవారం 22 వేల మంది గిరిజన విద్యార్థులు సూర్య నమస్కారాలతో గిన్నిస్ రికార్డు సాధించారు. రోజూ గంట సేపు యోగా చేస్తే ఎంతో మంచి ఫలితాలు ఉంటాయి. యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు. యోగాతో క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయి. యోగా దినోత్సవాన్ని 130 దేశాల్లో నిర్వహించుకుంటున్నారు. యోగాను అన్ని క్రీడల్లో భాగం చేయాలి. స్వర్ణాంధ్ర 2047 సాధనలో యోగాకు భాగస్వామ్యం కల్పిస్తాం. యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా ప్రధాని మోదీ మార్చారు. వికసిత్ భారత్‌లో భాగంగా రాష్ట్రాన్ని హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీగా మారుద్దాం. ప్రధాని స్ఫూర్తితో ఏపీలో నెల పాటు యోగాంధ్ర నిర్వహించాం. శరీరం, మనసు, ఆత్మ కలయికే యోగా. దీని వల్ల రోగనిరోధక శక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. యోగా ప్రజా ఉద్యమంగా మారింది.. జీవనశైలిలో భాగమైంది. రోజూ గంట పాటు యోగా చేయాలని పిలుపునిస్తున్నా. ఆసియా క్రీడలు, కామన్వెల్త్, ఒలింపిక్స్‌లో యోగాను చేర్చాలి. వన్ ఎర్త్-వన్ హెల్త్ సాధనకు అందరం కృషి చేద్దాం. యోగాంధ్ర కార్యక్రమం ట్రెండ్ సెట్టర్‌గా మారింది. ఇందులో భాగంగా 1.44 లక్షల మందికి శిక్షణ ఇచ్చాం. 1.40 లక్షలకు పైగా ప్రాంతాల్లో 2.17 కోట్ల మంది యోగాలో పాల్గొన్నారు. విశాఖలో నిర్వహించిన యోగాంధ్రలో 3 లక్షల మందికిపైగా పాల్గొన్నారు. యోగాంధ్రలో భాగంగా 1.70 కోట్ల మందికి ధ్రువపత్రాలు జారీ చేశాం' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. యోగాంధ్ర సూపర్ హిట్ అని అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించామని తెలిపారు. 3 లక్షల 3వేల మందికి పైగా అనుకున్న సమయానికి వేదిక వద్దకు చేరుకున్నారని.. ఒకేసారి రెండు గిన్నిస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని అన్నారు. ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామన్నారు. ప్రకృతి కూడా కరుణించిందని చెప్పారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని.. వరుణదేవుడు కూడా కరుణించాడన్నారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (ఖఓ ఓనీటతి) యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని అన్నారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతిక సాయంతో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఒకేసారి రెండు గిన్నిస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని అన్నారు. ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామన్నారు. ప్రకృతి కూడా కరుణించిందని చెప్పారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని.. వరుణదేవుడు కూడా కరుణించాడన్నారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (ఖఓ ఓనీటతి) యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని అన్నారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతిక సాయంతో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు వచ్చేశారన్నారు. 26 జిల్లాల్లో 26 థీమ్ బేస్ యోగా నిర్వహించామన్నారు. 100 పర్యాటక ప్రదేశాల్లో అనుకుంటే 101 చోట్ల చేశారని తెలిపారు. లక్షకు పైగా ప్రదేశాల్లో రెండున్నర కోట్లమంది యోగా చేసినట్లు వెల్లడించారు. విశాఖలో 10 ఏళ్ల క్రితం హుద్ హుద్ పరిణామాలను ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. నాడు దీపావళి టపాసులు కాల్చొద్దంటే మానేశారని.. నేడు యోగాకు రమ్మంటే ఉత్సాహంగా తరలివచ్చారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ సీఎం అభినందనలు తెలియజేశారు. 11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామన్నారు. గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామని తెలిపారు. యోగా వల్ల కుటుంబానికి భారం కాదని.. రాష్ట్రానికి భారం కాదని గుర్తించాలన్నారు. ఇంకా పెద్ద ఎత్తున యోగాంధ్రను ప్రోత్సహిస్తామని చెప్పారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి నూతన ఒరవడిలు సృష్టిస్తున్నామన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుతూ వైద్య ఖర్చులు బాగా తగ్గేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందన్నారు. మంత్రి లోకేష్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం పనితీరు వల్ల ప్రజా చైతన్యం పెరిగిందని ప్రధాని గుర్తించారన్నారు. వాస్తవాలు లేకుంటే ప్రధాని మాట్లాడరని.. ప్రధాని ప్రశంసలకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.



# 23న కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభ

**అమరావతి,జూన్ 21(సమయజ్యోతి):**

కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా మొదటి వార్షికోత్సవ సభ సోమవారం జరగనుంది. సుపరిపాలన.. తొలి అడుగు పేరుతో సభ నిర్వహించనున్నది ఏపీ ప్రభుత్వం. ఏపీ సచివాలయం వెనక ప్రాంతంలో సభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు.. భవిష్యత్తు కార్యాచరణ.. సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ వివరించనున్నారు. ప్రభుత్వం ప్రాధాన్యాలు.. పి 4పై ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉండనుంది. ఎమ్మెల్యేలు మంత్రులు మొదటి వార్షికోత్సవ సభలో పాల్గొననున్నారు. ఈ నెల 12 న జరగాల్సిన కూటమి మొదటి వార్షికోత్సవ సభ అహ్మదాబాద్ విమాన ప్రమాదంతో వాయిదా పడింది.

# జగన్‌కు వస్తున్న ఆదరణతో చంద్రబాబుకు భయం

## రైతులను పట్టించుకోని బాబు: పెద్దిరెడ్డి

**చిత్తూరు,జూన్ 21(సమయజ్యోతి):**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేకపోతున్నారంటూ వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఫైర్ అయ్యారు .. చిత్తూరులో మాజీ ఎమ్మెల్య చింతల రామచంద్రారెడ్డి సతీమణిని కుటుంబ సమేతంగా మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు నాయుడు మనస్థత్వంతోనే మామిడి రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు.. ఓ పక్క జిల్లా కలెక్టర్ నాలుగు రూపాయలు సబ్సిడీ ఇస్తాం, పల్ప్ ఫ్యాక్టరీలు ఎనిమిది రూపాయలు ఇవ్వాలని ఆదేశాలిచ్చినా.. ఫ్యాక్టరీ యజమానులు మాటవినడం లేదన్నారు. రైతులు మూడు రూపాయలకు ఇస్తామన్నా ఫ్యాక్టరీలు నిరాకరిస్తున్నారని విమర్శించారు.. రాష్ట్రంలో రైతు అన్నవాడు ఎవ్వరూ సంతోషంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు పెద్దిరెడ్డి.. ఇక, ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వైఎస్ జగన్ ప్రశ్నిస్తే ఆయనపై వ్యక్తిగత దూషణకు దిగుతున్నారని అన్నారని మండిపడ్డారు.. వైఎస్ జగన్ ప్రజల్లోకి వస్తే.. వారి నుంచి వస్తున్న జనాదరణను చూసి సీఎం చంద్రబాబు నాయుడు జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు.

# యోగా డేను సక్సెస్ కావడం ఆనందదాయకం

## కలెక్టర్ కృషిని అభినందించిన సిఎం చంద్రబాబు

**అమరావతి,జూన్21(సమయజ్యోతి):**

విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. యోగా డేను ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారని అభినందించారు. యోగా డే నిర్వహణలో కలెక్టర్ కృషి, ప్రణాళిక అమలుకు సీఎం కితాబిచ్చారు. కార్యక్రమం విజయవంతం కావడంలో అధికారులు కీలక పాత్ర పోషించారని, కూటమి నేతలు సమన్వయంతో పనిచేశారని కొనియాడారు. ఇవాళ విశాఖలో నిర్వహించిన యోగాంధ్ర వేడుకలో 3,02,087 మంది పాల్గొన్నారని ప్రభుత్వం నిర్ధారించింది. ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామని హర్షం వ్యక్తంచేశారు. ప్రకృతి కూడా కరుణించిందన్నారు. 20రోజుల క్రితం వర్షం పడుతుందనే సమాచారంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని వివరించారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతికత సాయంతో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖ సాగర తీరంలో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా సందర్భంగా వైజాగ్ సాగర తీరంలో ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'యోగాంధ్ర' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రసగించారు. యోగా విశిష్టతపై మాట్లాడారు. యోగాను ప్రపంచానికి పరిచయం చేసిందే ప్రధాన మంత్రి మోదీ అని.. ఆయన కృషి వల్లే ఈ రోజు 130 దేశాలు యోగా డే నిర్వహిస్తున్నాయని అన్నారు. హిస్టరీ రాయాలన్న..ఏ రికార్డు బ్రేక్ చేయాలన్న మోదీకే సాధ్యమంటూ ప్రధానిపై ప్రశంసల జల్లు కురిపించారు.

# యోగాంధ్రతో రికార్డు సృష్టించిన విశాఖ

## చంద్రబాబు, లోకేశ్ కృషి మరువలేనిది

## ప్రపంచమంతా విశాఖ వైపు చూసేలా చేశారు

## రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి,జూన్21(సమయజ్యోతి):**

యోగాంధ్రను విజయవంతం చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ఏపీ రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. విశాఖ వేదికగా యోగాంధ్ర అరుదైన రికార్డును సొంతం చేసుకుందని హర్షం వ్యక్తంచేశారు. ప్రపంచం మొత్తం ఒక్కసారిగా ఏపీ వైపు చూసిందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఎనలేని కృషి చేశారని కొనియడారు. ఒక్క విశాఖలోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2 కోట్ల మంది పైగా ప్రజలు యోగాసనాల్లో పాల్గొని చరిత్ర సృష్టించారని తెలిపారు. విశాఖ వేదికగా శనివారం నిర్వహించిన యోగాంధ్ర అరుదైన రికార్డ్‌ని సొంతం చేసుకుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. యోగాంధ్రను విజయవంతం చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఒక్క విశాఖలోనే కాక ఏపీవ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మందికి పైగా ప్రజలు యోగాసానాల్లో పాల్గొని చరిత్ర సృష్టించారని అన్నారు. ప్రజలు, కూటమి నేతలు, అధికారులు సమన్వయంతో యోగాంధ్రని విజయవంతం చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో శనివారం తెల్లవారుజామునే యోగాలో పాల్గొనేందుకు ప్రజలు తరలివచ్చారని విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలకు ఉత్తరాంధ్ర ప్రజలు ఇచ్చే గౌరవం ఇదని అన్నారు. విశాఖపట్నం వేదికగా యోగా దినోత్సవం గిన్నిస్ రికార్డ్ సాధించటం దేశానికి గర్వకారణమని ఉద్ఘాటించారు. ప్రజలు, యోగా సాధకులు స్వచ్ఛందంగా యోగాంధ్రలో పాల్గొన్నారని తెలిపారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని ఎంవీ ప్రణవ్ గోపాల్ అన్నారు. అందుకు ప్రజలు తమవంతు సహకారం యోగాలో పాల్గొని అందించారని చెప్పారు. యోగాంధ్రతో ప్రపంచం అంతా విశాఖపట్నం వైపు చూసిందని వెల్లడించారు. యోగాంధ్రతో విశాఖపట్నం ఖ్యాతి మరోసారి ప్రపంచానికి తెలిసిందని తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్రని విజయవంతం చేసిన ప్రజలకు, కూటమి నేతలకు, అధికారులకు ఎంవీ ప్రణవ్ గోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

# ముంబై హైవేపై ప్రమాదాల నివారణ

## ప్రమాద ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ఆనం

**నెల్లూరు,జూన్ 21(సమయజ్యోతి):**

జిల్లాలోని ఆత్మకూరు సమీపంలో ముంబాయి హైవేపై ఏఎస్ పేట క్రాస్ రోడ్డు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. చాలా మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు క్షతగాత్రులుగా నిలిచింది. ఆ ప్రాంతాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కృష్ణపట్నం పోర్టు - ముంబాయి జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని.. అధికారులతో స్వయంగా చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర అధికారులతో కలిసి చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. 2004 జూన్ నాటికి ఏడాది కాలంలో 22 ప్రమాదాలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చేపట్టిన చర్యల వల్ల ఈ ఏడాది జూన్ నాటికి 10 ప్రమాదాలు జరిగాయని... ప్రమాదాలని పూర్తిగా నివారించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఆత్మకూరు సర్కిల్‌లో నాలుగు పోలీస్‌స్టేషన్‌ల కింద 2024లో 68 ప్రమాదాల్లో 37 మంది మృతిచెందారని.. ఈ ఏడాది 27 ప్రమాదాల్లో 16 మంది చనిపోయారని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం విజయవంతమైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నేతృత్వంలో సాధ్యమైందన్నారు. భవిష్యత్తుతరాలకి ఆరోగ్య ఏపీని అందించే అవకాశం కలిగిందని అన్నారు. ఆదాయం లేని ఆలయాలకు దేవాదాయశాఖ నుంచి నెలకు రూ.10వేలు చొప్పున 5600 ఆలయాలకు ఇస్తున్నామన్నారు. మరిన్ని ఆలయాలను ఈ జాబితాలో చేరుస్తున్నామని... 481 ఆలయాలకు కూడా ఇస్తున్నామని చెప్పారు. అర్చకులకు గతంలో రూ.10 వేలు సంభావనని రూ.15వేలుకు పెంచామన్నారు. ఆలయాల కమిటీలు వేయడానికి రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలలోపు ఆదాయం ఉన్న వాటిని గుర్తించామన్నారు. కమిటీలో బ్రాహ్మణులు, నాయుబ్రాహ్మణలు ఉంటారన్నారు. పురాతన ఆలయాల పునర్నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. 600 మంది వేద పండితులకు నెలకు రూ.3వేలు చొప్పున ఇస్తున్నామన్నారు. ప్రధానమైన 21 ఆలయాల్లో నిత్య అన్నప్రసాదం కొనసాగుతుందని మంత్రి ఆనం రామనారాయాన రెడ్డి



# కొనసాగుతున్న ఆపరేషన్ సింధు

## ఇరాన్ నుంచి మరో 310 మంది విద్యార్థులు రాక

**న్యూఢిల్లీ,జూన్21(సమయజ్యోతి):**

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతుండటంతో ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. ఇందులో భాగంగా మరో ప్రత్యేక విమానం టెహ్రాన్ నుంచి శనివారం సాయంత్రం న్యూఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సురక్షితంగా చేరుకుంది. ఇందులో 310 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ వారి కుటుంబ సభ్యులు, అధికారులు సాదర స్వాగతం పలికారు. దీంతో 827 మంది భారతీయులను ఇప్పటివరకూ సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్టు కేంద్ర విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. యుద్ధం, ఉద్రిక్తతల నడుమ తమకు సురక్షితంగా తీసుకువచ్చిన భారత ప్రభుత్వానికి విమానాశ్రయానికి చేరుకున్న విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇరాన్ నుంచి తమను తరలించేటప్పుడు చక్కటి వసతి, లంచ్, డిన్నర్ వంటివన్నీ సకాలంలో అందించారని, తిరిగి స్వదేశానికి రావడం సంతోషంగా ఉందని అల్మాస్ రిజ్వి అనే స్టూడెంట్ తెలిపారు. ఇండియన్ ఎంబసీ ఎంతో సాయం చేసిందని, బారత ప్రభుత్వం తమపట్ల చాలా శ్రద్ధ తీసుకుందని చెప్పారు. ఃగా, ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా ఈనెల 20వ తేదీన ఇరాన్ నుంచి 290 మంది విద్యార్థులు ఢిల్లీకి చేరుకున్నారు. ఇరాన్ ప్రభుత్వం భారతీయుల కోసం గగనతలాన్ని తెరవడంతో పాటు అక్కడి నుంచి విమానాల ద్వారా సుమారు వెయ్యి మంది భారతీయులను తరలించేందుకు అనుమతించింది. దీనికి ముందు జూన్ 19న 110 మంది భారతీయ విద్యార్థులు అర్మేనియా, దోహా మీదుగా ఢిల్లీకి చేరుకున్నారు.

# పాడి కౌశిక్ రెడ్డికి ఊరట-షరతులతో కూడిన బెయిల్ మంజూరు

**వరంగల్,జూన్21(సమయజ్యోతి):**

హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఊరట లభించింది. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన న్యాయస్థానం అతనికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. క్వారీ యజమానిని బెదిరించిన కేసులో పోలీసులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కాజీపేట రైల్వే కోర్టులో హాజరుపర్చారు. 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేశారని కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌశిక్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. భారాస నేతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆరోపించారు. కాజీపేట కోర్టు.. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన అనంతరం భారాస నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి పోరాడుతున్నందుకే అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్ల క్రితం కేసులో అరెస్టు చేసి, కుట్ర పూరితంగా సెక్షన్లు మార్చారని ఆరోపించారు. పోలీసులు పెట్టిన సెక్షన్లు సరైనవి కావని తమ న్యాయవాదులు వాదించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించినా కోర్టులో న్యాయం జరిగిందన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తామంతా ప్రజల్లో ఉండి పోరాడుతామన్నారు.



## పంత్ టెస్టు సెంచరీల లిస్ట్

114 - ఇంగ్లాండ్ - ది ఓవల్ (2018)
159లి - ఆస్ట్రేలియా (2019)
101 - ఇంగ్లాండ్ - అహ్మదాబాద్ (2021)
100లి - దక్షిణాఫ్రికా - కేప్ టౌన్ (2022)
146 - ఇంగ్లాండ్ - బర్మింగ్ హామ్ (2022)
109 - బంగ్లాదేశ్ - చెన్నై (2024)
105లి - ఇంగ్లాండ్ - లీడ్స్ (2025)

# ఇంగ్లాండ్‌పై పంత్ సెంచరీ

ఇంగ్లాండ్?తో జరుగుతున్న తొలి టెస్టులో టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ రిషభ్ పంత్ అదరగొట్టాడు. 65 పరుగులతో వ్యక్తిగత స్కోర్?తో రెండో రోజు బ్యాటింగ్?కు దిగిన పంత్ అదే జోరు ప్రదర్శించాడు. మరో 35 పరుగుల జోడించి శతకం పూర్తి చేశాడు. సిక్స్?లు, బౌండరీలతో ప్రత్యర్థి బౌలింగ్?ను ధీటుగా ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలోనే 99 పరుగుల వద్ద భారీ సిక్స్?తో? టెస్టు కెరీర్?లో ఏడో సెంచరీ కంప్లీట్ చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో పంత్ ఓ అరుదైన ఘనత సాధించాడు. టెస్టు ఫార్మాట్లో భారత్ నుంచి అత్యధిక సెంచరీలు సాధించిన వికెట్ కీపర్ బ్యాటర్?గా రికార్డు కొట్టాడు. ఈ క్రమంలో టీమ్ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ (6)ని అధిగమించాడు. ఈ లిస్ట్?లో మాజీ ప్లేయర్ వృద్ధిమాన్ సాహ (3) మూడో స్థానంలో ఉన్నాడు. కాగా, పంత్ సాధించిన ఏడు సెంచరీల్లో ఐదు శతకాలు వీదేశీ పిచ్?లపైనే సాధించినవే కావడం విశేషం. ఇందులో లండన్, సిడ్నీ, కేప్?టౌన్, బిర్మింగమ్, హెడింగ్లీ మైదానాల్లో పంత్ సెంచరీలు చేశారు. మిగిలిన రెండింట్లో ఒకటి అహ్మదాబాద్?లో సాధించగా, మరొకటి చెన్నైలో బాదాడు.

మరోవైపు, కెప్టెన్ గిల్‌తో రెండో రోజు బ్యాటింగ్?ను పంత్ ఘనంగా ప్రారంభించాడు. 127 వ్యక్తిగత స్కోర్?తో బ్యాటింగ్ కొనసాగించిన గిల్, రెండో రోజు మరో 20 రన్స్? చేశాడు. జట్టు స్కోర్ 430 వద్ద గిల్ (147) ఔటయ్యాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్?కు 209 పరుగులు జోడించారు. ఆ తర్వాత వచ్చిన కరుణ్ నాయర్ (0) నాలుగు బంతులు ఆడి పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన మెల్?బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్?లో 37 బంతులు ఎదుర్కొన్న పంత్ 26 పరుగులు చేసి బోలాండ్ బౌలింగ్?లో ఔట్ అయ్యాడు. ఈ మ్యాచ్?లో క్రీజులో నిర్లక్ష్యంగా ఆడతూ అనవసరంగా వికెట్ సమర్పించాడని విమర్శలు వచ్చాయి. దీంతో అతడిపై టీమ్ఇండియా మాజీ ఆటగాడు సునీల్ గావస్కర్ ఫైర్ అయ్యాడు. 'స్టుపిడ్, స్టుపిడ్, స్టుపిడ్! అక్కడ ఇద్దరు ఫీల్డర్లు ఉన్నారు. అయినా నువ్వు అదే షాట్ ఎంచుకున్నావు. అంతకుముందు కూడా ఇలాగే ఆడావు. కానీ అక్కడ అప్పుడు ఎవరూ లేరు. ఆ తర్వాత ఫీల్డింగ్ చూసుకోవాల్సింది. నువ్వు డీప్ థర్డ్ మేన్ వద్ద క్యాచ్ అయ్యావు. భారత్ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నువ్వు ఆ షాట్ ఆడాల్సింది కాదు. పరిస్థితులను అర్థం చేసుకుని ఆడడం ముఖ్యం. ఇది నీ నేచురల్ గేమ్ అని చెప్పకు. ఐయామ్ సారీ, ఇది నీ నేచురల్ గేమ్ అస్సలు కాదు. నువ్వు ఎంచుకున్నది అత్యంత తెలివితక్కువ షాట్. అది నీ జట్టును మరింత దెబ్బతిసింది' అని గావస్కర్ అన్నాడు. కాగా, తాజా మ్యాచ్?లో తొలి ఇన్నింగ్స్?లోనే తన ప్రదర్శనతో ఆకట్టుకోవడంతో గావస్కర్ అతడిని మెచ్చుకున్నాడు. స్టుపిడ్ అన్న తన వ్యాఖ్యలతో యూ టర్న్ తీసుకున్నాడు. తాజాగా పంత్? సూపర్ అంటూ గావస్కర్ మెచ్చుకున్నాడు. దీంతో ఎవరితోనైతే స్టుపిడ్ అనిపించుకున్నాడో, వాళ్లతోనే సూపర్ అంటూ మెచ్చుకునేలా ఆడాడని పంత్?పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.



# తొలి డైమండ్ లీట్ టైటిల్ గెలుచుకున్న నీరజ్ చోప్రా

రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత, భారత జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా శుక్రవారం పారిస్ డైమండ్ లీగ్ లో జర్మనీకి చెందిన జులియన్ వెబర్ ను ఓడించి రెండేళ్ల తర్వాత తన తొలి డైమండ్ లీట్ టైటిల్ ను గెలుచుకున్నాడు నీరజ్ చోప్రా. అంతకుముందు నీరజ్ చోప్రా పారిస్ డైమండ్ లీగ్ లో వరుసగా రెండు సార్లు రెండో స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. తన మొదటి ప్రయత్నంలోనే అద్భుతమైన త్రోతో 88.16 మీటర్ల దూరం జావెలిన్ ను విసిరి టైటిల్ ను గెలుచుకున్నాడు నీరజ్. రెండో ప్రయత్నంలోనూ 85.10 మీటర్లు విసిరాడు. దీని తర్వాత తదుపరి మూడు త్రోలు ఫౌల్స్ అయ్యాయి. చివరి ప్రయత్నంలో నీరజ్ చోప్రా 82.89 మీటర్ల దూరాన్ని ప్రయాణించాడు. పారిస్ డైమండ్ లీగ్ లో నీరజ్ చోప్రాకు ఇది మొదటి విజయం. నీరజ్ చోప్రా 2017లో జూనియర్ ప్రపంచ ఛాంపియన్ గా ఇక్కడ పాల్గొన్నాడు. ఆ సయమంలో 5వ స్థానంలో నిలిచాడు. మొదటి రౌండ్‌లో నీరజ్ చోప్రా అగ్రస్థానంలో నిలిచాడు. ఆ తర్వాత వెబర్ (87.88 మీటర్లు) ట్రినిడాడ్, టొబాగోకు చెందిన కెషోర్న్ వాల్కాట్ (80.94 మీటర్లు) ఉన్నారు. రెండవ రౌండ్‌లో వెబర్ 86.20 మీటర్లు విసిరాడు. నీరజ్ 85.10 మీటర్లు విసిరాడు. వాల్కాట్ కొద్దిగా మెరుగుపడి 81.66 మీటర్లకు చేరుకున్నాడు. అయితే, నీరజ్ మొదటి త్రో అత్యుత్తమమని నిరూపించాడు. మూడవ రౌండ్‌లో, బ్రెజిల్‌కు చెందిన డా సిల్వా 86.62 మీటర్లు విసిరి పోటీలో తన ఉనికిని చాటుకున్నాడు. అంతకుముందు, పోలాండ్‌లో జరిగిన జానస్జ కుసోజిన్స్కి మెమోరియల్ మీట్‌లో పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్‌లో భారతదేశానికి చెందిన డబుల్ ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా 84.14 మీటర్ల ఉత్తమ ప్రయత్నంతో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ ఈవెంట్ అంతటా నీరజ్ లయలో కనిపించలేదు. చాలా ఫౌల్ త్రోలు జరిగాయి. ఈ సీజన్‌లో ఇది అతనికి మూడవ పతకం. కానీ దోహా డైమండ్ లీగ్‌లో తన ప్రదర్శనను పునరావృతం చేయలేకపోయాడు. ఆ సమయంలో, జర్మనీకి చెందిన జూలియన్ వెబర్ 86.12 మీటర్లు జావెలిన్ విసిరి బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. కానీ ఈసారి, నీరజ్ త్రో ముందు, వెబర్ నాల్గవ, ఐదవ రౌండ్లలో వరుసగా 83.13 మీటర్లు, 84.50 మీటర్ల త్రోలతో తిరిగి రావడానికి ప్రయత్నించాడు. కానీ అతను 88 మీటర్ల మార్కును దాటలేకపోయాడు. చివరి రౌండ్లో, నీరజ్ 82.89 మీటర్లు స్థిరంగా త్రో చేయగా, వెబర్ 81.08 మీటర్లు, డా సిల్వా 78.56 మీటర్లు విసిరారు. పోటీ మధ్యలో నీరజ్ ప్రదర్శన అస్థిరంగా ఉన్నప్పటికీ, అతని మొదటి త్రో నిర్ణయాత్మకంగా నిరూపించింది. అతను టైటిల్‌ను గెలుచుకున్నాడు. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా ఇప్పుడు జూలై 5న జరగనున్న 'నీరజ్ చోప్రా క్లాసిక్' మొదటి ఎడిషన్‌లో పాల్గొంటున్నాడు. ఈ పోటీని ముందుగా మే 24న నిర్వహించాలని నిర్ణయించారు. కానీ భారత్ పాకిస్తాన్ మధ్య సరిహద్దు ఉద్రిక్తత కారణంగా జూలై 5కి వాయిదా వేశారు.



# యశస్వి జైస్వాల్ అరుదైన ప్రపంచ రికార్డు

భారత డాషింగ్ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్ 148 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించాడు. లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ చారిత్రాత్మక ప్రపంచ రికార్డును సృష్టించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో తొలిసారిగా ఇలాంటి ప్రపంచ రికార్డు నమోదైంది. లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ తొలి రోజున యశస్వి జైస్వాల్ తుఫాన్ సెంచరీతో అలరించాడు. యశస్వి జైస్వాల్ తన టెస్ట్ కెరీర్‌లో ఐదవ సెంచరీ సాధించాడు. యశస్వి జైస్వాల్ 159 బంతుల్లో 101 పరుగులు చేశాడు. యశస్వి జైస్వాల్ 63.52 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి 16 ఫోర్లు, 1 సిక్స్ కొట్టాడు. 148 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇంతకు ముందు ఎన్నడూ జరగనిది ఈ సమయంలో యశస్వి జైస్వాల్ చేశాడు. 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో, ఇంగ్లాండ్ వర్సెస్ ఆస్ట్రేలియా గడ్డపై తన తొలి టెస్ట్ మ్యాచ్‌లోనే సెంచరీ చేసిన ప్రపంచంలోనే తొలి విదేశీ బ్యాట్స్‌మన్‌గా యశస్వి జైస్వాల్ నిలిచాడు. గత ఏడాది నవంబర్ 2024లో పెర్త్ టెస్ట్‌లో యశస్వి జైస్వాల్ అద్భుతమైన సెంచరీ (161 పరుగులు) సాధించాడు. ఆస్ట్రేలియా గడ్డపై యశస్వి జైస్వాల్‌కు ఇది తొలి టెస్ట్ మ్యాచ్. ఇంగ్లాండ్ గడ్డపై తన తొలి టెస్ట్ మ్యాచ్‌లోనే సెంచరీ సాధించి, యశస్వి జైస్వాల్ ఇప్పుడు 101 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి, అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. యశస్వి జైస్వాల్ 20 టెస్ట్ మ్యాచ్‌ల్లో 54.26 సగటుతో 1899 పరుగులు సాధించాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుంచి 5 సెంచరీలు, 2 డబుల్ సెంచరీలతో సహా 10 హాఫ్ సెంచరీలు వచ్చాయి. టెస్ట్ క్రికెట్‌లో యశస్వి జైస్వాల్ అత్యుత్తమ స్కోరు 214 పరుగులు. ఆస్ట్రేలియా తర్వాత, యశస్వి జైస్వాల్ ఇంగ్లాండ్‌లో తన తొలి టెస్ట్ పర్యటనలో సెంచరీ సాధించడం ద్వారా అందరినీ ఆకట్టుకున్నాడు. యశస్వి జైస్వాల్ చేసిన ఈ సెంచరీ గురించి సోషల్ మీడియాలో కూడా చాలా చర్చ జరుగుతోంది. లీడ్స్‌లో సాధించిన ఈ సెంచరీని యశస్వి జైస్వాల్ జీవితాంతం గుర్తుంచుకుంటాడు.

# గిల్ శతకంతో కోహ్లీ రికార్డు బద్దలు



లీడ్స్‌లోని హెడింగ్లీలో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో అద్భుతమైన సెంచరీ సాధించడం ద్వారా భారత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ తన టెస్ట్ కెప్టెన్సీని గ్రాండ్‌గా ప్రారంభించాడు. యంగ్ అండ్ డైనమిక్ భారత జట్టుకు నాయకత్వం వహించిన గిల్, ప్రశాంతంగా సెంచరీ కొట్టేశాడు. శుభ్‌మన్ గిల్ ఈ సెంచరీతో అనేక రికార్డులు బద్దలు కొట్టాడు. కెప్టెన్‌గా గిల్ మొదటి టెస్ట్ మ్యాచ్ ఇది, ఇందులో సెంచరీ సాధించడం ద్వారా అతను టీమ్ ఇండియాలో నమ్మకాన్ని పెంచాడు. ఇప్పుడు గిల్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో విరాట్ కోహ్లీని అధిగమించాడు. అయితే రోహిత్ శర్మకు మాత్రం చాలా దూరంలో ఉన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన భారతీయుల జాబితాలో గిల్ ఇప్పుడు విరాట్ కోహ్లీ కంటే ముందున్నాడు.గిల్ తన ఇన్నింగ్స్‌ను దూకుడుగా ప్రారంభించి, కేవలం 56 బంతుల్లోనే అర్ధ సెంచరీని సాధించాడు. ఆ తర్వాత అతను జోరు పెంచుకుంటూ 142 బంతుల్లోనే ఇంగ్లీష్ గడ్డపై తన తొలి టెస్ట్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో 16 బౌండరీలు ఉన్నాయి. 2019లో ప్రారంభమైంది, ఆ తర్వాత విరాట్ కోహ్లీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో మొత్తం 5 సెంచరీలు సాధించాడు. అదే సమయంలో, గిల్ ఇప్పుడు %ఔఙ%లో 6 సెంచరీలు సాధించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన భారతీయ ఆటగాడు రోహిత్ శర్మ, అతను 9 సార్లు సెంచరీలు సాధించాడు. గిల్ వయస్సు కేవలం 25 సంవత్సరాలు మాత్రమే. అతను రోహిత్‌ను కూడా సులభంగా అధిగమించి %ఔఙ% లో చారిత్రాత్మక రికార్డును తన పేరు మీద రాసుకునే ఛాన్స్ ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో అత్యధిక సెంచరీలు సాధించిన విషయంలో యశస్వి జైస్వాల్ విరాట్ కోహ్లీతో సమానంగా నిలిచాడు. జైస్వాల్ ఇప్పటివరకు 5 సెంచరీలు సాధించాడు, అదే సమయంలో రిషబ్ పంత్ కూడా ఈ విషయంలో తగ్గేదేలే అన్నట్టు ఉన్నాడు. ఇప్పటివరకు %ఔఙ%లో అతని బ్యాట్ నుంచి 4 సెంచరీలు వచ్చాయి. టెస్ట్ కెప్టెన్‌గా అరంగేట్రంలో హాఫ్ సెంచరీ సాధించిన తొమ్మిదవ భారతీయుడు, అతి పిన్న వయస్కుడిగా గిల్ రికార్డు పుస్తకాల్లో తన పేరును లిఖించుకున్నాడు. కేవలం 25 సంవత్సరాల 285 రోజుల వయసులో, ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో గిల్ ఈ మైలురాయిని చేరుకున్నాడు. ఈ ఘనతకు తోడు, గిల్ తన టెస్ట్ కెరీర్‌లో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీని కూడా నమోదు చేశాడు, నాయకుడిగా తన దూకుడు ప్రదర్శించాడు. ఈ సెంచరీతో లీడ్స్‌లో టెస్ట్ సెంచరీ సాధించిన భారత కెప్టెన్ల ఎలైట్ జాబితాలో గిల్ చేరాడు. ఈ ఘనత సాధించిన చివరి భారత కెప్టెన్ 2002లో సౌరవ్ గంగూలీ కాగా, మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ 1967లో ఈ ఘనత సాధించాడు. శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ సాధించి రికార్డుల మీద రికార్డులు బద్దలు కొట్టాడు. ఈ సెంచరీ ఇన్నింగ్స్ ఆధారంగా, శుభ్‌మన్ గిల్ 2,000 టెస్ట్ పరుగులు పూర్తి చేశాడు. దీనితోపాటు, కెప్టెన్‌గా తన తొలి టెస్ట్ ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించిన 5వ భారతీయ కెప్టెన్‌గా కూడా నిలిచాడు. అదే మ్యాచ్‌లో అతను టెస్ట్‌లో తన వ్యక్తిగతంగా అత్యంత వేగవంతమైన అర్ధ సెంచరీని సాధించాడు. అతను 56 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు.

# కుబేరా సినిమాపై శేఖర్ కమ్ముల స్పందన ఇలా



దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన 'కుబేరా' చిత్రం శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ధనుష్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. నాగార్జున, జిమ్ సర్భ్ ప్రత్యేక పాత్రల్లో నటించారు. ఈ సినిమా చూసిన అభిమానులు చాలా రోజుల తర్వాత తెలుగులో ఒక మంచి సినిమా వచ్చింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ సందర్భంగా చిత్రయూనిట్ నేడు సక్సెస్‌మీట్‌ను ఏర్పాటు చేసింది. మీట్‌లో నాగార్జునతో పాటు దర్శకుడు శేఖర్ కమ్ముల పాల్గొని కుబేరని హిట్ చేసినందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఈ సినిమా రన్‌టైం (181 నిమిషాలు) ఎక్కువగా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్న విషయం తెలిసిందే. సినిమా రన్‌టైం కాస్త తగ్గించి ఉంటే బాగుండేదని టాక్ వినిపిస్తుంది. అయితే ఈ విషయంపై తాజాగా స్పందించారు శేఖర్ కమ్ముల. కుబేర రన్‌టైం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కథ అనుకున్నప్పటి నుంచి రియాలిటీకి దగ్గరగా తీయాలి అనుకున్నాం. అందుకే అల తెరకెక్కించాం. ఈ సినిమా రన్‌టైం విషయంలో కామెంట్స్ వినిపిస్తున్న మాటా నిజమే కానీ. ఎంతవరకు కత్తిరించాలో.. ఎంత చూపించాలి అనేది దర్శకుడికి అతడి టీమ్‌కి తెలియనిది కాదు. అందుకే సినిమాను కత్తిరించకుండా ఉంచాం. అప్పుడే సినిమాకి న్యాయం చేసినట్లు ఉంటుంది. ప్రేక్షకులకు సినిమా నచ్చితే రన్‌టైం గురించి ఆలోచించరంటూ శేఖర్ చెప్పుకొచ్చాడు.



# నిహారికకు ఇష్టం లేకుండా పెళ్లి చేశాం.. : నాగబాబు

మెగా బ్రదర్ నాగబాబు ప్రస్తుతం ఒక పక్క రాజకీయాలతో బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారాడు. ఇక చాలా రేర్ గా యూట్యూబ్స్ కి ఇంటర్వ్యూలు ఇచ్చే నాగబాబు తాజాగా ఒక యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పిల్లల గురించి మాట్లాడాడు. నాగబాబుకు కొడుకు వరుణ్ తేజ్, కూతురు నిహారిక ఉన్నారు. ముకుంద సినిమాతో వరుణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. మంచి వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ వరుణ్ తనకంటూ అభిమానులను సంపాదించుకున్నాడు. ఏడాది క్రితం హీరోయిన్ లావణ్య త్రిపాఠిని వివాహం చేసుకున్న వరుణ్ కొన్నేళ్లుగా మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ప్రస్తుతం వరుణ్ ఒక కొరియన్ హర్రర్ కథ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తున్నాడు. నిహారిక కొణిదెల.. మెగా కాంపౌండ్ నుంచి ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఏకైక వారసురాలు. ఒక మనసు సినిమాతో ఆమె టాలీవుడ్ కు పరిచయమైంది. అయితే మొదటి సినిమాతోనే విమర్శలు అందుకున్న నిహారికఆ తరువాత పలు సినిమాల్లో నటించినా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అయితే ట్రోలింగ్ గురవుతుంది అనుకున్నారో.. లేక విజయం అందుకోదేమో అనుకున్నారో తెలియదు కానీ, మెగా ఫ్యామిలీ నిహారికకు పెళ్లి చేసేసింది. చిరంజీవి ఫ్రెండ్ కొడుకు అయిన జొన్నలగడ్డ చైతన్యతో నిహారిక వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. నిహారిక – చైతన్య కలకాలం కలిసి ఉంటారు అనుకున్న మెగా ఫ్యాన్స్ కు నిరాశ ఎదురయ్యింది. ఆ జంట విభేదాల వలన విడాకులు తీసుకొని విడిపోయారు. దీంతో నిహారిక మరోసారి ట్రోలింగ్ కు గురైంది. కావాలనే నిహారిక అత్తవారింటిని వదిలేసి వచ్చిందని, పబ్ వివాదం ఆ జంటను వేరు చేసిందని రకరకాలుగా వార్తలు పుట్టుకొచ్చాయి. ఇలాంటివేమీ పట్టించుకోని నిహారిక ప్రస్తుతం నిర్మాతగా మారి మొదటి సినిమాతోనే గద్దర్ అవార్డును సొంతం చేసుకుంది. తాజాగా నాగబాబు తన కూతురు నిహారిక పెళ్లి గురించి మాట్లాడుతూ ..' నిహారిక పెళ్లి విషయంలో మేము పొరపాటు చేసాం. మేము వారిని ప్రోపర్ గా జడ్జ్ చేయలేకపోయాము. వారికి సింక్ అవ్వలేదు. మ్యూచువల్ గా ఇద్దరు విడిపోయారు.



# నా బాడీ నా ఇష్టం : శృతిహాసన్

కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పుడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి. కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్టబెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది. దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్లు బ్రేకప్ చెప్పుకున్నారు.మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది. అతడితో ఎంజాయ్ చేసిన ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. అయితే తాజాగా శృతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. టీనేజ్ లో ఉన్నప్పుడు నా ముక్కు నాకు నచ్చకపోవడంతో 'సర్జరీ' చేయించుకున్నాను అని తెలిపింది. ఇక ముఖం మరింత అందంగా కనిపించేందుకు పిల్లర్స్ కూడా వాడాను. కొంత మంది వీటిని బయటకి చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ నేను అలా కాదు నా నాబాడీ నా ఇష్టమన్నారు శృతిహాసన్.



# పెళ్లి తర్వాత మెగా కొడలి మొదటి సినిమా

మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత కొన్ని రోజులు సినిమాలకు బ్రేక్‌నిచ్చిన విషయం తెలిసిందే. 2023లో వరుణ్ తేజ్‌తో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన లావణ్య సుమారు ఏడాదిపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అయితే పెళ్లి తర్వాత మెగా కోడలిగా రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపింది. లావణ్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం సతీ లీలావతి(). భీమిలీ కబడ్డీ జట్టు సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తాతినేని సత్య ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాలపై నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో లావణ్య కోపంతో అరుస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే మూవీ భార్య భర్తలమధ్య ఉన్న అనుబంధం ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తుండగా, సినిమాటోగ్రాఫర్‌గా బినేంద్ర మీనన్, ఎడిటింగ్ బాధ్యతలను సతీష్ సూర్య చేపడుతున్నారు. మరోవైపు లావణ్య- వరుణ్ దంపతులు త్వరలోనే తల్లిదండ్రులం కాబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు.



# వరుస సినిమాలతో ప్రియాంక మోహన్ బిజీ

ప్రియాంక మోహన్.. స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అమ్మడు. పేరుకు మలయాళ నటినే అయినా పక్కింటమ్మాయిలా కనిపిస్తూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారంభంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. ఈ అందాల తార ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్ గా ఎంపికైంది ప్రియాంక మోహన్. చివరిగా సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకుంది ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నటివరకు గ్లామర్ డోస్ కు దూరంగా ఉండే ఈ అమ్మడు ఇప్పుడు తన బ్యూటీ ఫుల్ ఫొటోలతో అభిమానులను మెప్పిస్తుంది. 2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. అదే సంవత్సరం న్యాచురల్ స్టార్ నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు సినిమాకు పరిచయమైందీ అందాల తార. ఆతర్వాత శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించింది. ఆతర్వాత టాలీవుడ్ లో గ్యాప్ ఇచ్చింది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. చీరకట్టులో అందాలు ఒలకబోస్తూ క్రేజీ ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. అమ్మడి అందాలను పొగుడుతూ కామెంట్స్ చేస్తున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685